APMUL003-48/01/1/2006-TC September 2007

## ఖుర్ఆన్ ప్రచురణ కొరకు విన్నపం

అల్లాహ్ దయవల్ల అనువాదం, వ్యాఖ్యానాల రూపంలో, తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు భాషలలో 30 భాగాలుగా ఖుర్ఆన్ ప్రచురించడం జరిగింది. ఇప్పుడు ఈ 30 భాగాలను ఒకే సంపుటంలో చేర్చవలసి ఉంది. తెలుగు భాషలో ఖుర్ఆన్ ఒకే సంపుటం గల 5000 కాపీలు ప్రచురించటానికి 6,00,000 ఖర్చు అవుతుంది. ఉర్దూలో 5000 కాపీలు ప్రచురించటానికి 6,00,000 ఖర్చు అవుతుంది, ఇంగ్లీషులో 5000 కాపీలు ప్రచురించటానికి 6,00,000 ఖర్చు అవుతుంది. వీటిలో ఒక భాగం ప్రచురించడానికి 20,000 ఖర్చు అవుతుంది. 30 మంది కలిస్తే తెలుగు భాషలో, ఒకే సంపుటంలో ఖుర్ఆన్ మొత్తం ప్రచురించడం సాధ్యం అవుతుంది. ఇది సదఖెజారియగా పరిగణించ బడి ఎల్లప్పుడు పుణ్యం లభించే మార్గంగా ఏర్పడుతుంది. ఈ సదావకాశాన్ని వినియోగించుకోవలసిందిగా విన్నవించుకుంటున్నాము.

మా వద్ద ఖుర్ఆన్ అనువాదం,
ప్రామాణిక వ్యాఖ్యానాలు 30 విడిభాగాల రూపంలో లభిస్తున్నాయి.

| | |
|---|---|
| తెలుగు 30 భాగాలు - | రూ. 300/- |
| ఉర్దూ 30 భాగాలు - | రూ. 300/- |
| ఇంగ్లీష్ 30 భాగాలు - | రూ. 400/- |


Contact Address :-
**FIKRE AKHIRATH**
(TELUGU MONTHLY)
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki,
Hyderabad - 500 008, A.P. Phone : 94407 24403

Rs.10/-

Printed at:
Front Line Printers S.No. 276, Sai Krupa Market, Mahboob Mansion, Malakpet, Hyd. (A.P.)

K2224/PRESS 5B/105/06-07

సంచిక నెం. 4 సెప్టెంబర్ 2007

మాస పత్రిక

# ఫిక్రె ఆఖిరత్

(పరలోకచింత)

# FIKRE AKHIRATH

Monthly Magazine

Reg. No. 2164

చీఫ్ ఎడిటర్

**ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు**

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ 9866752878

ప్రకాశకులు

**ఇదారా ఫిక్రె ఆఖిరత్**

Contact Address :
MOULANA ABDUL SALAM UMRI
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P. Phone : 94407 24403

## రోజా - ఉపవాస వ్రతం - అస్సామ్

ఇస్లాం రెండవ విధిరోజా అంటే ఉపవాస వ్రతం. అసలు రోజాలో ఉన్న రహస్యమేమిటి? నమాజ్ ప్రతిరోజు అయిదు వేళలాజ్ఞాపకం చేసిందాన్నే. ఉపవాస వ్రతం సంవత్సరానికి ఒక సారి ఒక నెలంతా ప్రతి దినం ప్రతి నిమిషం జ్ఞాపకం చేస్తూ ఉంటుంది. రమజాన్‌లో ఉషోదయం నుండి సూర్యాస్తమయం వరకు అన్నపానీయాలు సేవించడం నిషేధించబడింది.

మనం రాత్రి చివరిఘడియల్లో ప్రాతః కాలానికి ముందు సహర్ అంటే భోజనం చేస్తూ ఉంటాము. అజాన్ పిలుపు వినగానే భోజనం చేయడం ఆపివేస్తాము. అది ఎంత రుచికరమైన భోజనమైనా, ఎంత ఇష్టమైన భోజనమైనా, ఎంత ఆకలిగా ఉన్నా సరే మన మనసు ఎంతకోరినా సూర్యాస్తమయం వరకు ఏమీ తినేది లేదు. ఇతరులతో ఉన్నా, ఒంటరిగా ఉన్నా, ఇతరులు చూస్తున్నా, చూడక పోయినా ఒక్క నీటి చుక్క అయినా నోట్లో వేయము. ఎందుకంటే అల్లాహ్ చూస్తున్నాడనే విషయం మన మనసుల్లో మెదులుతూ ఉంటుంది. ఈ నిషేధాలు, ఆజ్ఞలు ఒక నిర్ణీత సమయం వరకే ఉంటాయి అయితే సూర్యాస్తమయం తర్వాత మనకునచ్చిన ఆహారాన్నీ, పానియాన్ని తినవచ్చు, త్రాగవచ్చు.

భయభక్తులు, అల్లాహ్ ఎల్లప్పుడూ కనిపెట్టి ఉన్నాడనే భయం మరణానంతర జీవితంలో విచారించడం జరుగుతుందనే ధృడవిశ్వాసం, అల్లాహ్ మరియు అయన ప్రవక్త పట్ల పరిపూర్ణ విధేయతా మొదలైన భావనలు ఈ ఆచరణ వెనుక దాగిఉన్నాయి. ప్రతి సంవత్సరం రమజాన్ వస్తుంది. మనకు మంచిశిక్షణ ఇచ్చి మరీ వెల్తుంది. సత్కార్యాలను చేయమని ప్రోత్సహిస్తుంది. దుష్కార్యాలకు దూరంగా ఉండమని హెచ్చరిస్తుంది. ఈ విధంగా ఒక ముస్లింని ఒక పరిపూర్ణ ముస్లింగా, స్వర్గ ప్రవేశానికి యోగ్యునిగా తయారు చేస్తుంది.

రమజానులో గమనించ దగ్గ మరో విషయం ఏమిటంటే, ఉపవాస వ్రతాన్ని ప్రతివ్యక్తి వేర్వేరు కాలాల్లో, వేర్వేరు విధానాలతో పాటించటానికి వీల్లేదు. అందరికీ ఒకే విధానం ఒకే సమయం నియమించాడు ఆ అల్లాహ్. రమజాన్ వల్ల ముస్లిం

సమాజానికి ఎన్నొలాభాలు ప్రయోజనాలు కలుగుతాయి. ఈ పవిత్ర నెలలో ముస్లిముల్లో ప్రశాంతత, పవిత్రత, పరిశుద్ధతలు చోటుచేసుకుంటాయి. ముస్లిముల హృదయాలు విశ్వాసం, దైవభీతి, విధేయతాభావాలతోనిండి ఉంటాయి. ప్రత్యేకంగా ముస్లిములు సత్కార్యాల్లో పరస్పరం సహకరించుకుంటారు. ఈ పవిత్ర రమజాన్ నెల ముస్లిములంతా సమానమేనన్నీ ముస్లిములంతా ఒకే సంఘమని ఇందులో ప్రతి ఒక్కరికీ బాధ్యత ఉందనీ గుర్తుచేస్తుంది.

అయితే ముస్లిములు ఒక్క విషయం గుర్తుంచుకోవాలి మనం ఉపవాసం ఉండటంవల్ల అల్లాహ్‌కు ఎటువంటి లాభము చేకూరదు. పాటించిన వారికి లాభం, పాటించనివారికి నష్టం చేకూరుతుంది. కొందరు ముస్లిములయి కూడా, దైవాదేశాలను తిరస్కరిస్తూ విచ్చలవిడిగా జీవితం గడుపుతుంటారు. ఇలాంటి ముస్లిములు అల్లాహ్ దృష్టిలో ముస్లిములు కారు. సంక్షిప్తంగా చెప్పాలంటే ఈ పవిత్ర రమజాన్ మాసం ఒక ముస్లింని దైవభీతిపరునిగా తీర్చిదిద్దుతుంది. అల్లాహ్ (త) మనందరికి రమజాన్ సుభాలను సంతోషాలను దీవెనలను పొందేభాగ్యం ప్రసాదించుగాక! అమీన్.

మీ ముస్లిం సోదరుడు

**అబ్దుస్సలామ్ ఉమ్రీ**

ఇదార ఫిక్రె ఆఖిరత్

హైదరాబాద్ - 500 008, ఆంధ్ర ప్రదేశ్.



# రోజా ( విధి ఉపవాసాలు)

**★ రోజా ఇస్లామీయ ప్రధాన విధుల్లో ముఖ్యమైన విధి :-**

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللّٰهُ عَنْهُمَا قَالَ: قَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ بُنِيَ الْإِسْلَامُ عَلٰى خَمْسٍ شَهَادَةِ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَأَنَّ مُحَمَّدًا رَسُوْلُ اللّٰهِ، وَإِقَامِ الصَّلَاةِ، وَإِيْتَاءِ الزَّكَاةِ، وَالْحَجِّ، وَصَوْمِ رَمَضَانَ . رواه البخاري

అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు: ''ఇస్లాం అయిదు విషయాలపై ఆధారపడి ఉన్నది.''
1) కలిమషహాదత్ 2) నమాజ్ స్థాపించుట (3) జకాత్ చెల్లించుట. (4) హజ్ యాత్ర చేయుట. (5) రమజాన్ ఉపవాసాలు పాటించుట. (బుఖారీ)

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ أَعْرَابِيًّا أَتَى النَّبِيَّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَالَ دُلَّنِيْ عَلٰى عَمَلٍ إِذَا عَمِلْتُ دَخَلْتُ الْجَنَّةَ، قَالَ: "تَعْبُدُ اللّٰهَ لَا تُشْرِكُ بِهِ شَيْئًا وَتُقِيْمُ الصَّلَاةَ الْمَكْتُوْبَةَ وَتُؤَدِّيْ الزَّكَاةَ الْمَفْرُوْضَةَ وَتَصُوْمُ رَمَضَانَ قَالَ وَالَّذِيْ نَفْسِيْ بِيَدِهِ لَا أَزِيْدُ عَلٰى هٰذَا فَلَمَّا وَلّٰى قَالَ النَّبِيُّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ "مَنْ سَرَّهُ أَنْ يَّنْظُرَ إِلٰى رَجُلٍ مِنْ أَهْلِ الْجَنَّةِ فَلْيَنْظُرْ إِلٰى هٰذَا" رواه البخاري

అబూహురైరహ్ (ర) ఉల్లేఖన:- ప్రవక్త (స) వద్దకు ఒక వ్యక్తి వచ్చి ''నేను స్వర్గంలో ప్రవేశించేలా, ఏదైనా ఒక సత్కార్యం బోధించండి '' అని విన్నవించుకున్నాడు. అప్పుడు ప్రవక్త (స), ''అల్లాహ్‌ను ఆరాధించు, ఆయనకు ఎవరినీ సాటి కల్పించకు, విధినమాజాలు ఆచరించు, విధిజకాతును చెల్లించు, రమజాను ఉపవాసాలను పాటించు'' అని హితబోధ చేసారు. దానికి ఆవ్యక్తి ''అల్లాహ్ సాక్షి! ఇంతకు మించి నేనేమీచేయను. అని అన్నాడు. ఆవ్యక్తి వెళ్ళిపోయిన తరువాత ప్రవక్త (స), ''స్వర్గవాసిని చూడాలనుకున్నవారు ఇతన్ని చూసుకోండి. ''అని అన్నారు. (బుఖారీ)

**రోజా ప్రత్యేకత**

**★ రమజాన్ మాసం ప్రారంభమవగానే స్వర్గద్వారాలు తెరువ బడుతాయి మరియు నరకద్వారాలు మూయబడుతాయి :-**

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ
إِذَا دَخَلَ رَمَضَانَ فُتِحَتْ أَبْوَابُ السَّمَاءِ وَغُلِّقَتْ أَبْوَابُ جَهَنَّمَ وَسُلْسِلَتِ
الشَّيَاطِينُ. متفق عليه

అబూహురైరహ్ (ర) ఉల్లేఖన: ప్రవక్త (స) ఇలా ప్రవచించారు :- రమజాన్ మాసం ప్రారంభమవగానే ఆకాశ ద్వారాలు తెరువబడతాయి. నరక ద్వారాలు మూయబడతాయి. షైతానులు బధించబడతారు. (బుఖారీ, ముస్లిం)

**★ రమజాన్‌లో ఉమ్‌రహ్ చేస్తే హజ్ చేసినంత ప్రతిఫలం లభిస్తుంది :-**

عَنْ عَطَاءٍ قَالَ: سَمِعْتُ ابْنَ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا يُحَدِّثُنَا قَالَ: قَالَ رَسُولُ اللهِ
صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ لِامْرَأَةٍ مِنَ الْأَنْصَارِ سَمَّاهَا ابْنُ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا
فَنَسِيتُ اسْمَهَا: "مَا مَنَعَكِ أَنْ تَحُجِّي مَعَنَا؟ قَالَتْ: لَمْ يَكُنْ لَنَا إِلَّا نَاضِحَانِ
فَحَجَّ أَبُو وَلَدِهَا وَابْنُهَا عَلَى نَاضِحٍ وَتَرَكَ لَنَا نَاضِحًا نَنْضَحُ عَلَيْهِ قَالَ: فَإِذَا
جَاءَ رَمَضَانُ فَاعْتَمِرِي فَإِنَّ عُمْرَةً فِيهِ تَعْدِلُ حَجَّةً". رواه مسلم

అతా ఉల్లేఖన :- అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ ఇలా అంటూ ఉండగా నేను విన్నాను:'' ప్రవక్త (స) ఒక అన్సార్ స్త్రీతో ఇలాఅన్నారు. ''అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (ర) ఆమెపేరు కూడా పేర్కొన్నారు, కాని నేను మరచిపోయాను. ''నీవు మాతో హజ్‌కు రాకూడదూ?'' ఆస్త్రీ ఇలా విన్నవించుకున్నది ''మావద్ద రెండు ఒంటెలు ఉన్నాయి. ఒక దాని పై నాభర్త, నాకుమారుడు ఇద్దరూ హజ్‌కు వెళ్ళారు, మిగిలిన ఈఒక్క ఒంటెను నీళ్ళ కోసం ఉపయోగిస్తాము. ''దానికి ప్రవక్త (స) ఇలా అన్నారు. ''మంచిది. రమజాన్ మాసం వస్తే ఉమ్‌రహ్ చేసుకో'' దానికి హజ్ చేసినంత పుణ్యం లభిస్తుంది. (ముస్లిమ్)

**★ తీర్పు దినంనాడు ఉపవాసం ఉపవాసకుని కోసం సిఫారసు చేస్తుంది. :-**

عَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرٍو رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ:
"الصِّيَامُ وَالْقُرْآنُ يَشْفَعَانِ لِلْعَبْدِ يَوْمَ الْقِيَامَةِ يَقُولُ الصِّيَامُ أَيْ رَبِّ مَنَعْتُهُ الطَّعَامَ
وَالشَّهْوَةَ فَشَفِّعْنِي فِيهِ، وَيَقُولُ الْقُرْآنُ: مَنَعْتُهُ النَّوْمَ بِاللَّيْلِ فَشَفِّعْنِي فِيهِ،
قَالَ: فَيُشَفَّعَانِ". رواه احمد والطبراني



అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (ర) ఉల్లేఖన : ప్రవక్త (స) ఇలా ప్రవచించారు.'' రోజా మరియు ఖుర్‌ఆన్ తీర్పుదినంనాడు దాసుని కొరకు సిఫారసు చేయుదురు. రోజా ఇలా అంటుంది ''ఓ నాప్రభూ! నేను ఈ దాసున్ని అన్నపానీయాలకు, మనోవాంఛలకు దూరంగా ఉంచాను. అందువల్ల అతని గురించి నా సిఫారసు స్వీకరించు, ఖుర్‌ఆన్ ఇలా అంటుంది ''ఓ నాప్రభూ! నేను ఈ దాసుణ్ణి రాత్రివేళ నిద్రకు దూరంగా ఉంచాను. అందువల్ల అతని గురించి నా సిఫారసు స్వీకరించు ''అప్పుడు ఇద్దరి సిఫారసులు స్వీకరించ బడతాయి (తబ్‌రానీ) (అహ్మద్)

**★ ఉపవాసానికి అనంతమైన ప్రతిఫలం ఉంది :-**

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ اللهُ
عَزَّوَجَلَّ: كُلُّ عَمَلِ ابْنِ آدَمَ لَهُ، إِلَّا الصِّيَامَ، فَإِنَّهُ لِي وَأَنَا أَجْزِي بِهِ، وَالصِّيَامُ
جُنَّةٌ، فَإِذَا كَانَ يَوْمُ صَوْمِ أَحَدِكُمْ، فَلَا يَرْفُثْ يَوْمَئِذٍ، وَلَا يَصْخَبْ، فَإِنْ سَابَّهُ
أَحَدٌ، أَوْ قَاتَلَهُ، فَلْيَقُلْ: إِنِّي امْرُؤٌ صَائِمٌ، وَالَّذِي نَفْسُ مُحَمَّدٍ بِيَدِهِ لَخُلُوفُ فَمِ
الصَّائِمِ، أَطْيَبُ عِنْدَ اللهِ يَوْمَ الْقِيَامَةِ، مِنْ رِيحِ الْمِسْكِ، وَلِلصَّائِمِ فَرْحَتَانِ
يَفْرَحُهُمَا، إِذَا أَفْطَرَ فَرِحَ بِفِطْرِهِ، وَإِذَا لَقِيَ رَبَّهُ، فَرِحَ بِصَوْمِهِ. رواه مسلم

అబూహురైరహ్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ప్రవచించారు: ''అల్లాహ్ (త) ఇలా శెలవిస్తున్నాడు'' మానవుని ప్రతి సత్కార్యం అతని కొరకే ఒక్క ఉపవాసం తప్ప రోజా నా కొరకే అందువల్ల నేనే దాని ప్రతి ఫలం ప్రసాదిస్తాను. రోజా డాలువంటిది. కనుక మీలో రోజా ఉన్నవారు దుర్భాషలాడరాదు. బూతుమాటలు పలుకరాదు. ఎవరైనా తిట్లకు దిగినా, పొట్లాటకు దిగినా, కేవలం నేను రోజాతో ఉన్నాను అని పలకాలి. ఎవరి చేతిలో ముహమ్మద్ ప్రాణం ఉందో ఆయన సాక్షి! ఉపవాసం ఉన్నవాడి నోటి సువాసన తీర్పు దినంనాడు అల్లాహ్‌కు ముష్క్ కన్నా ప్రియమైనదిగా ఉంటుంది. ఉపవాస వ్రతుని కొరకు రెండు సంతోష సమయాలు ఉన్నాయి. ఒకటి ఉపవాసం విరమించినపుడు, రెండు తన ప్రభువును కలసి రోజాకు బదులుగా తన ప్రభువు నుండి బహుమానం పొందినపుడు సంతోషిస్తాడు. (ముస్లిమ్)

**★ ఉపవాసకుల కోసం స్వర్గంలో ఒక ప్రత్యేకమైన ద్వారం ఉంది. దాని పేరు ''రయ్యాన్''**

عَنْ سَهْلِ بْنِ سَعْدٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِنَّ
فِي الْجَنَّةِ بَابًا يُقَالُ لَهُ الرَّيَّانُ، يَدْخُلُ مِنْهُ الصَّائِمُونَ يَوْمَ الْقِيَمَةِ
لَا يَدْخُلُ مِنْهُ أَحَدٌ غَيْرُهُمْ. متفق عليه

సహల్ బిన్ సఅద్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ప్రవచించారు. స్వర్గంలో ఒక ద్వారం ఉంది. దానిపేరు రయ్యాన్. తీర్పు దినంనాడు ఉపవాస కులు ఈద్వారంగుండా ప్రవేశిస్తారు. వీరు తప్ప ఇతరు లెవ్వరూ అందులో ప్రవేశించరు. (బుఖారీ, ముస్లిమ్)

**★ అల్లాహ్ (త) రమజాన్ నెలంతా ప్రజలకు నరకవిముక్తి ప్రసాదిస్తూ ఉంటాడు:-**

عَنْ اَبِیْ هُرَيْرَةَ رَضِیَ اللّٰهُ عَنْهُ عَنْ رَسُوْلِ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: إِذَا كَانَتْ اَوَّلُ لَيْلَةٍ مِنْ رَمَضَانَ، صُفِّدَتِ الشَّيَاطِيْنُ وَمَرَدَةُ الْجِنِّ، وَغُلِّقَتْ اَبْوَابُ النَّارِ، فَلَمْ يُفْتَحْ مِنْهَا بَابٌ، وَفُتِّحَتْ اَبْوَابُ الْجَنَّةِ، فَلَمْ يُغْلَقْ مِنْهَا بَابٌ، وَنَادَى مُنَادٍ: يَا بَاغِيَ الْخَيْرِ اَقْبِلْ. وَيَا بَاغِيَ الشَّرِّ اَقْصِرْ. وَلِلّٰهِ عُتَقَاءُ مِنَ النَّارِ. وَذٰلِكَ فِیْ كُلِّ لَيْلَةٍ. رواه ابن ماجه (صحيح)

అబూహురైరహ్ (ర) ఉల్లేఖన:- ప్రవక్త (స) ఇలా ప్రవచించారు:- రమజాన్ తొలిరాత్రి నాడే షైతానులను, తల తిరిగిన జిన్నులను బంధించటం జరుగుతుంది. నరక ద్వారాలన్నీ మూయబడతాయి. వాటిలో ఏద్వారమూ తెరచిఉండదు. స్వర్గ ద్వారాలన్నీ తెరువబడతాయి. వాటిలో ఏద్వారమూ మూసి ఉండదు. ఒక ప్రకటించే (దైవదూత) వాడు ఇలా ప్రకటిస్తాడు. ''ఓ మంచిని కోరేవాడా! ముందడుగువేయి. (ఆలస్యం చేయకు), ఓ చెడును కోరేవాడా! ఆగిపో. రమజాన్‌లో అల్లాహ్ (త) ప్రతిరాత్రి ప్రజలకు నరకవిముక్తి ప్రసాదిస్తూ ఉంటాడు. (ఇబ్నెమాజ)

**★ అల్లాహ్ (త) ప్రతిరోజా ఉపవాసవిరమణసమయంలో ప్రజలకు నరక విముక్తి ప్రసాదిస్తూ ఉంటాడు :-**

عَنْ جَابِرٍ رَضِیَ اللّٰهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ إِنَّ لِلّٰهِ عِنْدَ كُلِّ فِطْرٍ عُتَقَاءَ وَذٰلِكَ فِیْ كُلِّ لَيْلَةٍ. رواه ابن ماجه صحيح

జాబిర్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ప్రవచించారు: ''అల్లాహ్ (త) ప్రతిరోజా ఉపవాసవిరమణా సమయంలో ప్రజలకు నరకవిముక్తి ప్రసాదిస్తూ ఉంటాడు.

(ఇబ్నెమాజ)

**★ రమజాన్‌లో ఉపవాసం పాటించే వారు, రాత్రివేళ ఆరాధించేవారు తీర్పుదినం నాడు సత్యవంతులతో, సాక్షులతో ఉంటారు:-**

عَنْ عَمْرِو بْنِ مُرَّةَ الْجُهَنِيِّ رَضِیَ اللّٰهُ عَنْهُ قَالَ: جَاءَ رَجُلٌ إِلَى النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَالَ: يَا رَسُوْلَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ أَرَأَيْتَ إِنْ شَهِدْتُ أَنْ لَا



إِلٰهَ إِلَّا اللّٰهُ، وَأَنَّكَ رَسُوْلُ اللّٰهِ، وَصَلَّيْتُ الصَّلَوَاتِ الْخَمْسَ وَأَدَّيْتُ الزَّكَاةَ، وَصُمْتُ رَمَضَانَ، وَقُمْتُهُ، فَمِمَّنْ أَنَا؟ قَالَ: مِنَ الصِّدِّيْقِيْنَ وَالشُّهَدَاءِ.
رواه البزار وابن ماجه وابن حبان (صحيح)

అమ్రిబిన్ ముర్రహ్ జుహ్నీ (ర) ఉల్లేఖన :- ఒక వ్యక్తి ప్రవక్త ముహమ్మద్ (స) వద్దకువచ్చి ఇలా విన్నవించు కున్నాడు. ''ఓ అల్లాహ్ ప్రవక్తా! ఒకవేళ నేను అల్లాహ్ తప్ప ఆరాధ్యులెవరూ లేరని, తమరు అల్లాహ్ ప్రవక్త అని సాక్ష్యం ఇచ్చి, అయిదు పూటలు నమాజ్ ఆచరిస్తూ, జకాత్ చెల్లిస్తూ, రమజాన్ ఉపవాసాలు పాటిస్తూ రాత్రులు ప్రార్థనలో గడుపుతూ ఉంటే నన్ను ఏలా పరగణిస్తారు? ''దానికి ప్రవక్త (స) నిన్ను సత్యవంతునిగా, సాక్షిగా పరిగణించడం జరుగుతుందని సమాధానంఇచ్చారు.

(ఇబ్నెమాజ, ఇబ్నెహిబ్బాన్)

## ఉపవాసాల ప్రాముఖ్యత

**★ రమజాన్ శుభాలను పొందని వాడే దురదృష్టవంతుడు :-**

وَعَنْ اَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: دَخَلَ رَمَضَانُ فَقَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ: "إِنَّ هٰذَا الشَّهْرَ قَدْ حَضَرَكُمْ وَفِيْهِ لَيْلَةٌ خَيْرٌ مِنْ اَلْفِ شَهْرٍ مَنْ حُرِمَهَا فَقَدْ حُرِمَ الْخَيْرَ كُلَّهُ وَلَا يُحْرَمُ خَيْرَهَا إِلَّا كُلُّ مَحْرُوْمٍ". رواه ابن ماجه

అనస్ బిన్ మాలిక్ (ర) ఉల్లేఖన :- రమజాన్ నెల ప్రారంభమవగానే, ప్రవక్త (స) ఇలాప్రవచించారు ''నిస్సందేహంగా ఈనెలలో ఒక రాత్రి ఉంది. ఇది వేయి నెలల కంటే ఉత్తమమైనది దీన్ని పొందనివాడు శుభాలకు దూరం అవుతాడు. దురదృష్టవంతుడే దీనికి దూరం కాగలడు. (ఇబ్నెమాజ)

**★ రమజాన్ నెలను పొంది కూడా క్షమాపణ లభించని వాడు నాశనమవుగాక:-**

عَنْ كَعْبِ بْنِ عُجْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ "أُحْضُرُوا الْمِنْبَرَ فَحَضَرْنَا فَلَمَّا ارْتَقَى دَرَجَةً قَالَ: (آمِيْنَ) فَلَمَّا ارْتَقَى الدَّرَجَةَ الثَّانِيَةَ قَالَ: (آمِيْنَ) فَلَمَّا ارْتَقَى الدَّرَجَةَ الثَّالِثَةَ قَالَ: (آمِيْنَ) فَلَمَّا نَزَلَ قُلْنَا يَا رَسُوْلَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ لَقَدْ سَمِعْنَا مِنْكَ الْيَوْمَ شَيْئًا مَا كُنَّا نَسْمَعُهُ، قَالَ: إِنَّ جِبْرِيْلَ عَرَضَ لِيْ فَقَالَ بَعُدَ مَنْ أَدْرَكَ رَمَضَانَ فَلَمْ يُغْفَرْ لَهُ قُلْتُ

(آمِينْ) فَلَمَّا رَقِيتُ الثَّانِيَةَ قَالَ بَعُدَ مَنْ ذُكِرَتْ عِنْدَهُ لَمْ يُصَلِّ عَلَيْكَ فَقُلْتُ
(آمِينَ) فَلَمَّا رَقِيتُ الثَّالِثَةَ قَالَ بَعُدَ مَنْ أَدْرَكَ أَبَوَيْهِ الْكِبَرُ عِنْدَهُ أَوْ أَحَدَهُمَا فَلَمْ
يُدْخِلاَهُ الْجَنَّةَ قُلْتُ (آمِينْ)". رواه الحاكم

<u>కఅబ్ బిన్ ఉజ్‌రహ్ (ర) ఉల్లేఖన :-</u> ప్రవక్త (స) తన అనుచరులను మెంబర్ తెమ్మని ఆదేశించారు. మేము మెంబర్ తీసుకువచ్చాము. ప్రవక్త (స) మొదటి మెట్టుపైకి ఎక్కి ''ఆమీన్'' అన్నారు, మళ్ళీ రెండవ మెట్టుపైకి ఎక్కి ''ఆమీన్'' అన్నారు. అదేవిధంగా మూడవ మెట్టుపైకి ఎక్కి ''ఆమీన్'' అన్నారు. ఆతరువాత ప్రవక్త (స) మెంబర్‌పై నుండి క్రిందికి దిగగానే మేమిలా విన్నవించుకున్నాము. ఓ అల్లాహ్ ప్రవక్తా! మేము ఈనాడు విన్నట్లు ఇంతకు ముందు ఎన్నడూ వినలేదు. దానికి ప్రవక్త (స) ఇలా ప్రవచించారు.' ''జిబ్రయీల్ (అ) నా వద్దకు వచ్చి ''రమజాన్ నెల పొంది కూడా తన పాపాలకు క్షమాపణ పొందని వాడికి వినాశనం తప్పదు ''అని అన్నారు. దానికి సమాధానంగా నేను ''ఆమీన్'' అన్నాను. ఆతరువాత నేను రెండవ మెట్టు పై ఎక్కినపుడు జిబ్రయీల్, ''తన ముందు ముహమ్మద్ ప్రవక్త (స) పేరు ప్రస్తావించబడినా, ఆయన పై దరూద్ పంపని వ్యక్తి నశించుగాక! ''అని అన్నారు. దానికి సమాధానంగా నేను ''ఆమీన్'' అన్నాను. ఆతరువాత నేను మూడవ మెట్టుపై ఎక్కినపుడు జిబ్రయీల్ (అ), ''వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను లేదా వారిలోని ఏ ఒక్కరినైనా పొంది, వారి సేవ చేసి స్వర్గం పొందలేని వ్యక్తి నశించుగాక! ''అని అన్నారు. దానికి సమాధానంగా నేను ''ఆమీన్'' అన్నాను.'' (హాకిమ్)

<u>★ రోజా (ఉపవాసం) పాటించనివారి భయంకర పర్యవసానం:-</u>

وَعَنْ أَبِي أُمَامَةَ الْبَاهِلِيِّ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ
وَسَلَّمَ يَقُولُ: "بَيْنَمَا أَنَا نَائِمٌ أَتَانِي رَجُلاَنِ فَأَخَذَا بِضَبْعَيَّ فَأَتَيَا بِي جَبَلاً وَعْرًا
فَقَالاَ: اصْعَدْ فَقُلْتُ: إِنِّي لاَ أُطِيقُهُ، فَقَالاَ: إِنَّا سَنُسَهِّلُهُ لَكَ فَصَعِدْتُ حَتَّى إِذَا
كُنْتُ فِي سَوَاءِ الْجَبَلِ إِذَا بِأَصْوَاتٍ شَدِيدَةٍ، قُلْتُ: مَا هٰذِهِ الْأَصْوَاتُ؟ قَالُوا:
هٰذَا عُوَاءُ أَهْلِ النَّارِ، ثُمَّ انْطُلِقَ بِي فَإِذَا أَنَا بِقَوْمٍ مُعَلَّقِينَ بِعَرَاقِيبِهِمْ مُشَقَّقَةٍ
أَشْدَاقُهُمْ تَسِيلُ أَشْدَاقُهُمْ دَمًا، قَالَ قُلْتُ: مَنْ هٰؤُلاَءِ؟ قَالَ: الَّذِينَ يُفْطِرُونَ قَبْلَ
تَحِلَّةِ صَوْمِهِمْ ......". الحديث رواه ابن خزيمة وابن حبان (صحيح)

అబూ ఉమామ బాహిలీ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా అంటూ ఉండగా నేను



విన్నాను. ''నేను పడుకొని ఉన్నాను. నావద్దకు ఇద్దరు వ్యక్తులు వచ్చారు. వారు నా భుజాలు పట్టుకొని ఎత్తైన కొండపైకి తీసుకువెళ్ళారు. ఈ కొండపైకి ఎక్కు దామా! అని వారన్నారు. ''నేను ఎక్కలేను'' అని నేనన్నాను. మేము మీకొరకు సౌకర్యం చేకూరుస్తామని ''వారన్నారు. నేను ఎక్కాను చివరికి కొండ శిఖరాన్ని చేరుకున్నాను. అక్కడ నేను భయంకరమైన అరుపులు కేకలు విన్నాను. ఈ అరుపులు, కేకలు ఎవరివి? అని నేనడిగాను. దానికి వారు ఇవి నరకవాసుల అరుపులు కేకలు, అని సమాధానమిచ్చారు. ఆతరువాత వారు నాతోపాటు ముందుకు సాగారు. అక్కడ కొందరిని తలక్రిందులుగా వ్రేలాడ గట్టి, వారినోర్లు చీల్చ బడ్డాయి. వాటి ద్వారా రక్తం కారుతుంది. ''వీరెవరు: ''అని నేనడిగాను దానికివారు ఉపవాసం పాటించనివారు.'' అని సమాధానం ఇచ్చారు. (ఇబ్నె ఖుజైమహ్, ఇబ్నె హిబ్బాన్)

## ఉపవాసం ఖుర్‌ఆన్ వెలుగులో

<u>★ ఇస్లాం ప్రధానవిధుల్లో ఉపవాసం ఒకవిధి. రోజా పూర్వ జాతులపైకూడా విధించ బడింది. దుష్కార్యాలకు దూరంగా ఉండే, సత్కార్యాలు చేసే శిక్షణ ఇవ్వటమే రోజా అసలు ఉద్దేశం:-</u>

﴿يَاأَيُّهَا الَّذِينَ آمَنُوا كُتِبَ عَلَيْكُمُ الصِّيَامُ كَمَا كُتِبَ عَلَى الَّذِينَ مِنْ قَبْلِكُمْ
لَعَلَّكُمْ تَتَّقُونَ﴾ (۱۸۳:۲)

విశ్వాసులారా! ఉపవాసం మీ కంటే ముందు జాతులపై విధించబడినట్లు, మీకు విధిగా నిర్ణయించబడింది. దీని వల్ల మీలో భయభక్తులు జనిస్తాయి. (అల్ బఖరహ్ - 183)

<u>★ రమజాన్ పొందిన ప్రతి ముస్లిమ్ నెలంతా ఉపవాసాలు ఉండటం తప్పనిసరి విధి. ప్రయాణీకులు, వ్యాధిగ్రస్తులు ఉపవాసం పాటించటం తప్పని సరి కాదు. అయితే తప్పిన ఆదినాలను రమజాన్ తరువాత పూర్తి చేసుకోవాలి. వ్యాధిగ్రస్తులు, ప్రయాణీకులు ఉపవాసం ఉండకపోవటానికి పరిహారం ఏది లేదు. అల్లాహ్‌ను ప్రత్యేకంగా ఆరాధించటానికి, స్తుతించటానికే రమజాన్ నెల :-</u>

﴿شَهْرُ رَمَضَانَ الَّذِي أُنْزِلَ فِيهِ الْقُرْآنُ هُدًى لِلنَّاسِ وَبَيِّنَاتٍ مِنَ الْهُدَىٰ
وَالْفُرْقَانِ فَمَنْ شَهِدَ مِنْكُمُ الشَّهْرَ فَلْيَصُمْهُ وَمَنْ كَانَ مَرِيضًا أَوْ عَلَىٰ سَفَرٍ فَعِدَّةٌ
مِنْ أَيَّامٍ أُخَرَ يُرِيدُ اللّٰهُ بِكُمُ الْيُسْرَ وَلَا يُرِيدُ بِكُمُ الْعُسْرَ وَلِتُكْمِلُوا الْعِدَّةَ
وَلِتُكَبِّرُوا اللّٰهَ عَلَىٰ مَا هَدَاكُمْ وَلَعَلَّكُمْ تَشْكُرُونَ﴾ (۱۸۵:۲)

ఖుర్‌అన్ అవతరించబడిన నెల రమజాను నెల. సర్వమానవాళికీ మార్గ దర్శకం. రుజుమార్గం చూపే, సత్యాలను వేరు పరిచే స్పష్టమైన ఆదేశాలు గలది. ఇక నుండి రమజాను పొందిన వ్యక్తి ఆనెలంతా విధిగా ఉపవాసం ఉండాలి. కాని వ్యాధి గ్రస్తులు, ప్రయాణీకులు ఈ ఉపవాసదినాలను తరువాత దినాలలో పూర్తి చేయాలి. అల్లాహ్ మీకు సౌకర్యం కలుగ జెయ్యాలనే అభిలషిస్తాడు. మిమ్మల్ని కష్టపెట్టాలని మాత్రం తలంచడు. మీరు ఉపవాసాలను పూర్తి చెయ్యటానికి, అల్లాహ్ మీకు ప్రసాదించిన మహా ఉపదేశానికి మీరు అల్లాహ్ గొప్పతన్నాన్ని కొని యాడటానికి, ఆయనకు మీరు కృతజ్ఞతలు తెలుపుకోవటానికి ఇది ప్రవేశ పెట్టబడింది. (అల్ బఖరహ్ - 185)

★ **ప్రవిత్ర రమజానులో రాత్రివేళ భార్యతో సంభోగించటం ధర్మ సమ్మతమే. ఉపవాస విరమణా సమయం నుండి తెల్లవారు జాముకు ముందు వరకుకట్టుబాట్లు మినహాయించడం జరిగింది. అయితే ఏతెకాఫ్‌లో ఉన్న వ్యక్తికి రాత్రి వేళ భార్యతో సంభోగించుట నిషిద్ధం :-**

﴿ أُحِلَّ لَكُمْ لَيْلَةَ الصِّيَامِ الرَّفَثُ إِلَى نِسَآئِكُمْ هُنَّ لِبَاسٌ لَّكُمْ وَأَنْتُمْ لِبَاسٌ لَّهُنَّ
عَلِمَ اللّٰهُ أَنَّكُمْ كُنْتُمْ تَخْتَانُوْنَ أَنْفُسَكُمْ فَتَابَ عَلَيْكُمْ وَعَفَا عَنْكُمْ فَالْئٰنَ بَاشِرُوْهُنَّ
وَابْتَغُوْا مَا كَتَبَ اللّٰهُ لَكُمْ وَكُلُوْا وَاشْرَبُوْا حَتّٰى يَتَبَيَّنَ لَكُمُ الْخَيْطُ الْأَبْيَضُ مِنَ
الْخَيْطِ الْأَسْوَدِ مِنَ الْفَجْرِ ثُمَّ أَتِمُّوا الصِّيَامَ إِلَى الَّيْلِ وَلَا تُبَاشِرُوْهُنَّ وَأَنْتُمْ
عٰكِفُوْنَ فِي الْمَسٰجِدِ تِلْكَ حُدُوْدُ اللّٰهِ فَلَا تَقْرَبُوْهَا كَذٰلِكَ يُبَيِّنُ اللّٰهُ اٰيٰتِهٖ
لِلنَّاسِ لَعَلَّهُمْ يَتَّقُوْنَ ﴾ (١٨٧:٢)

ఉపవాసకాలంలో రాత్రి సమయాలలో మీరు మీ భార్యల వద్దకు పోవటం మీకొరకు ధర్మసమ్మతం చెయ్యబడింది. వారు మీకు దుస్తులు, మీరు వారికి దుస్తులు, మీరు రహస్యంగా ఆత్మద్రోహానికి పాల్పడుతున్నారనే విషయం అల్లాహ్‌కు తెలిసిపోయింది. అయినప్పటికీ ఆయన మీ అపరాధాన్ని మన్నించాడు. మిమ్మల్ని క్షమించాడు. ఇక నుండి మీరు మీ భార్యలతో సంభోగం చేయవచ్చు. అల్లాహ్ మీ కొరకు ధర్మ సమ్మతం చేసిన సుఖాన్నే పొందండి. మరియు రాత్రి నలుపు రేఖల నుండి ఉషోదయపు ధవళరేఖలు ప్రస్ఫుటమయ్యే వరకు, మీరు తినండి, త్రాగండి. ఆతరువాత చీకటి పడే వరకు మీ ఉపవాసం పూర్తి చెయ్యండి. అయితే మస్జిదులో ''ఏతెకాఫ్'' పాటించేటప్పుడు మీరు మీ.భార్యలతో సంభోగించకండి. ఇవి అల్లాహ్ విధించిన హద్దులు, వీటి సమీపానికి



కూడా పోకండి. ఈ విధంగా అల్లాహ్ (త) తన ఆజ్ఞలను ప్రజలకు స్పష్టపరుస్తున్నాడు. వారు భయభీతులు కలిగి ఉంటారని. (అల్ బఖరహ్ - 187)

## రమజాన్ నెలవంకను చూచే నియమాలు

★ **పవిత్ర రమజాన్ నెలవంక చూచి ఉపవాసాలు ప్రారంభించాలి. షాబాన్ చివరిరోజు ఆకాశంలో మబ్బులు వ్యాపించి ఉంటే షాబాన్ 30 రోజులు పూర్తి చేసుకోవాలి. ఒకవేళ రమజాన్ చివరిరోజు ఆకాశంలో మేఘాలు ఉంటే రమజాన్ 30 రోజులు పూర్తి చేసుకోవాలి :-**

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللّٰهُ عَنْهُمَا قَالَ: قَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ "لَا تَصُوْمُوْا
حَتّٰى تَرَوُا الْهِلَالَ وَلَا تُفْطِرُوْا حَتّٰى تَرَوْهُ فَإِنْ غُمَّ عَلَيْكُمْ فَاقْدُرُوْا لَهُ" متفق عليه

అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు: ''చంద్రున్ని చూడకుండా రమజాన్ ఉపవాసాలు ప్రారంభించకండి. ఒకవేళ ఆకాశం మేఘాలమయంగా ఉంటే నెలకు 30 రోజులు పూర్తి చేసుకోండి. (ముత్తఫకున్ అలైహి)

★ **ఒక్క ముస్లిం సాక్ష్యం ఇచ్చినా ఉపవాసాలు ప్రారంభించవచ్చు :-**

وَعَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللّٰهُ عَنْهُمَا قَالَ: تَرَآى النَّاسُ الْهِلَالَ فَأَخْبَرْتُ النَّبِيَّ صَلَّى
اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ إِنِّي رَأَيْتُهُ فَصَامَ وَأَمَرَ النَّاسَ بِصِيَامِهِ. رواه ابوداود (صحيح)

అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (ర) ఉల్లేఖన :- ప్రజలు నెలవంక చూసారు. నేను కూడా నెలవంక చూచానని ప్రవక్త (స) కు తెలియపరిచాను. ఆతరువాత ప్రవక్త (స) కూడా ఉపవాసం పాటించారు. ఇతరులకూ ఉపవాసం పాటించమని ఆదేశించారు. (అబూదావూద్)

★ **నెలవంకను చూచి ఈదుఆను పఠించటం ప్రవక్త (స) సాంప్రదాయం:-**

عَنْ طَلْحَةَ بْنِ عُبَيْدِ اللّٰهِ رَضِيَ اللّٰهُ عَنْهُمَا أَنَّ النَّبِيَّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ كَانَ إِذَا
رَأَى الْهِلَالَ قَالَ: "اَللّٰهُمَّ أَهِلَّهُ عَلَيْنَا بِالْيُمْنِ وَالْإِيْمَانِ وَالسَّلَامَةِ وَالْإِسْلَامِ، رَبِّيْ
وَرَبُّكَ اللّٰهُ". رواه الترمذي (صحيح)

**తల్హా బిన్ ఉబేదుల్లాహ్ (ర) ఉల్లేఖన :-** ప్రవక్త (స) నెలవంకను చూచిన తరువాత ఈ దుఆను పఠించేవారు. ''ఓ అల్లాహ్! నీవు మాకు శాంతి భద్రతలు మరియు ఇస్లాం యొక్క చంద్రుని ప్రసాదించు. ఓ చంద్రుడా! నీకూ, నాకూ ప్రభువు అల్లాహ్‌యే. (తిర్‌మిజి)

★ **నెలవంకను చూచి ఉపవాసాలు ప్రారంభించినప్పుడు, ముగించినప్పుడు అక్కడి ప్రాంతాన్ని, దేశాన్ని దృష్టిలో ఉంచుకోవాలి.రమజానులో ఒక దేశం నుండి మరో దేశానికి ప్రయాణంచేసేటప్పుడు. ఉపవాసాల సంఖ్య అధికమైతే, వాటిని పాటించరాదు. లేదా అదనపు ఉపవాసాల సంకల్పంతో పాటించవచ్చు. ఒకవేళ తక్కువైతే ఈద్ పండుగ తర్వాత పూర్తిచేసుకోవాలి :-**

عَنْ كُرَيْبٍ مَوْلَى ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ أُمَّ الْفَضْلِ بَعَثَتْهُ إِلَى مُعَاوِيَةَ بِالشَّامِ، فَقَالَ: فَقَدِمْتُ الشَّامَ، فَقَضَيْتُ حَاجَتَهَا وَاسْتُهِلَّ عَلَيَّ رَمَضَانُ وَأَنَا بِالشَّامِ، فَرَأَيْتُ الْهِلاَلَ لَيْلَةَ الْجُمُعَةِ ثُمَّ قَدِمْتُ الْمَدِيْنَةَ فِيْ آخِرِ الشَّهْرِ فَسَأَلَنِيْ عَبْدُ اللهِ بْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا ثُمَّ ذَكَرَ الْهِلاَلَ فَقَالَ: مَتَى رَأَيْتُمُ الْهِلاَلَ؟ فَقُلْتُ: رَأَيْنَاهُ لَيْلَةَ الْجُمُعَةِ، فَقَالَ: أَنْتَ رَأَيْتَهُ؟ قُلْتُ: نَعَمْ! وَرَآهُ النَّاسُ وَصَامُوْا وَصَامَ مُعَاوِيَةُ فَقَالَ: لَكِنَّا رَأَيْنَاهُ لَيْلَةَ السَّبْتِ فَلاَ نَزَالُ نَصُوْمُ حَتَّى نُكْمِلَ ثَلاَثِيْنَ أَوْنَرَاهُ فَقُلْتُ أَفَلاَ تَكْتَفِيْ بِرُؤْيَةِ مُعَاوِيَةَ وَصِيَامِهِ؟ فَقَالَ لاَ هٰكَذَا أَمَرَنَا رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ. رواه احمد ومسلم وابوداؤد والنسائي

కురైబ్ (ర) (ఇబ్నె అబ్బాస్ (ర) గారి సేవకులు) ఉల్లేఖన :- ఉమ్మెఫజల్ (ర)(ఇబ్నె అబ్బాస్ గారి భార్య) అతన్ని షామ్‌లో ఉన్న ముఆవియహ్ (ర) వద్దకు ఒక పని మీద పంపించారు. కురైబ్ ఇలా అంటున్నారు. నేను షామ్‌వచ్చి వారి పని నెరవేర్చాను. ఇంకా నేను షామ్‌లోనే ఉండగా. రమజాన్ నెలవంక కనిపించింది. నేను కూడా రమజాన్ రాత్రి నెలవంకను చూసాను ఆతరువాత రమజాన్ చివరిలో మదీనా తిరిగి వచ్చాను. అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (ర) నెలవంక మీరు ఎప్పుడు చూసారు? అని అడిగారు. దానికి నేను శుక్రవారం రాత్రి చూసాము అని చెప్పాను. నువ్వు చూసావా? అని నన్ను అడిగారు. అవునని, ఇతరులు కూడా చూసారని, అందరూ ముఆవి యహ్‌తో పాటు ఉపవాసాలు ప్రారంభించారని అన్నాను. అప్పుడు అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (ర) మేమైతే శనివారంనాడు నెలవంకను చూసామని , మేము ఆప్రకారం గానే ఉపవాసాలు



పాటిస్తామని, ముప్పది రోజులు పూర్తి చేసుకుంటామని, లేదా నెల వంక చూస్తామని అన్నారు. అప్పుడు ''మీకు ముఆవియహ్ (ర) చూడటం, ఉపవాసం పాటించటం చాలదా? అని నేనన్నాను. అప్పడతను లేదు మాకు ప్రవక్త (స) ఈ విధంగానే ఆదేశించారు అని అన్నారు. (ముస్లిమ్, అబూదావూద్, నసాయి)

★ **మేఘాలవల్ల షవ్వాల్ నెలవంక కనబడక ఉపవాసం పాటించిన తరువాత నెలవంక కనబడిందని తెలిసే ఉపవాసాన్ని విరమించాలి :-**

عَنْ أَبِيْ عُمَيْرِ بْنِ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُمَا عَنْ عُمُوْمَةٍ لَهُ مِنْ أَصْحَابِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أَنَّ رَكْبًا جَاءُوْا إِلَى النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَشْهَدُوْنَ أَنَّهُمْ رَأَوُا الْهِلاَلَ بِالْأَمْسِ فَأَمَرَهُمْ: أَنْ يُفْطِرُوْا، وَإِذَا أَصْبَحُوْا أَنْ يَغْدُوْا إِلَى مُصَلاَّهُمْ.

رواه ابوداود (صحيح)

అబూ ఉమైర్ బిన్ అనస్ (ర) తన ప్రవక్త (స) సహచరులైన చిన్నాన్నలద్వారా ఉల్లేఖిస్తున్నారు.' కొందరు ప్రమాణికులు ప్రవక్త (స) వద్దకు వచ్చి, నిన్న మేము షవ్వాల్ నెలవంకను చూచాము అని సాక్ష్యం ఇచ్చారు అప్పుడు ప్రవక్త (స) తన అనుచరులను ఉపవాసం విరమించమని, మరియు రేపు ఉదయం ఈద్ నమాజుకు ఈద్ ప్రార్థనా స్థలానికి రావలసిందిగా ఆదేశించారు. (అబూదావూద్)

## సంకల్పము

★ **సత్కార్యాల ప్రతిఫలం సంకల్పంపై ఆధారపడి ఉన్నది :-**

عَنْ عُمَرَبْنِ الْخَطَّابِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُوْلُ: "إِنَّمَا الْأَعْمَالُ بِالنِّيَّاتِ وَإِنَّمَا لِكُلِّ امْرِىءٍ مَانَوَى فَمَنْ كَانَتْ هِجْرَتُهُ إِلَى دُنْيَا يُصِيْبُهَا أَوْ إِلَى امْرَأَةٍ يَنْكِحُهَا فَهِجْرَتُهُ إِلَى مَا هَاجَرَ إِلَيْهِ" رواه البخاري

ఉమర్ బిన్ ఖత్తాబ్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ప్రవచించారు. ''సత్కార్యాలు కేవలం సంకల్పంపై ఆధారపడి ఉంటాయి మనిషి దేన్ని గురించి సంకల్పించు కుంటాడో, అతనికి అదే ప్రాప్తమవుతుంది. ఎవరు ప్రపంచం కొరకు లేదా, స్త్రీని వివాహమాడటానికి హిజ్రత్ (వలసపోవటం) చేస్తారో, వారి హిజ్రత్ ప్రపంచం కొరకోలేక స్త్రీ కొరకా చేసిన హిజ్రత్ గా పరిగణించబడుతుంది.'' (బుఖారీ)

★ **చూపుగోలురోజా (ఉపవాసం) పాటికల్పించటానికి సమానం:-**

عَنْ شَدَّادِ بْنِ أَوْسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ سَمِعْتُ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ
يَقُوْلُ: مَنْ صَلَّى يُرَائِيْ فَقَدْ أَشْرَكَ وَمَنْ صَامَ يُرَائِيْ فَقَدْ أَشْرَكَ وَمَنْ تَصَدَّقَ
يُرَائِيْ فَقَدْ أَشْرَكَ. رواه احمد (حسن)

<u>షద్దాద్ బిన్ఔస్ (ర) ఉల్లేఖన :-</u> ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను. ''ప్రదర్శనాబుద్ధితో నమాజ్ చేసే వాడు సాటికల్పించాడు ప్రదర్శనా బుద్ధితో ఉపవాసం పాటించినవాడు సాటికల్పించాడు. ప్రదర్శనా బుద్ధితో దానం చేసినవాడు సాటికల్పించాడు. (అహ్మద్)

★ <u>ఉపవాస సంకల్పం అంటే మనసులోని ఉద్దేశ్యం మాత్రమే. దీనికి ఎలాంటి ప్రత్యేకపదాలు లేవు, విధి ఉపవాససంకల్పం ఫజ్ర్ కంటే ముందుగా చేయటం తప్పనిసరి:-</u>

عَنْ حَفْصَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: "مَنْ لَمْ
يَجْمَعِ الصِّيَامَ قَبْلَ الْفَجْرِ فَلَا صِيَامَ لَهُ". رواه ابوداود والترمذي

<u>హఫ్సా (ర) ఉల్లేఖన :</u> ప్రవక్త (స) ఇలా ప్రవచించారు.'' ఫజ్ర్ కంటే ముందు ఉపవాస సంకల్పం చేయని వారి ఉపవాసం ఉపవాసంగా పరిగణించబడదు. (అబూదావూద్, తిర్మిజి)

★ <u>నఫిలీ (అదనపు) ఉపవాసాల కొరకు సూర్యుడు వాలకముందు ఎప్పుడైనా సంకల్పం చేసుకోవచ్చు, అదనపు (నఫిలీ) ఉపవాసం ఏసమయమైనప్పటికీనా, ఏకారణంగానైనా, విరమించుకోవచ్చు :-</u>

عَنْ عَائِشَةَ أُمِّ الْمُؤْمِنِيْنَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: دَخَلَ عَلَيَّ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ
وَسَلَّمَ ذَاتَ يَوْمٍ، فَقَالَ: هَلْ عِنْدَكُمْ شَيْءٌ؟ فَقُلْنَا: لَا. قَالَ: فَإِنِّيْ إِذَنْ صَائِمٌ، ثُمَّ
أَتَانَا يَوْمًا آخَرَ فَقُلْنَا يَارَسُوْلَ اللهِ! أُهْدِيَ لَنَا حَيْسٌ فَقَالَ: أَرِيْنِيْهِ فَلَقَدْ أَصْبَحْتُ
صَائِمًا فَأَكَلَ. رواه مسلم

<u>ఆయిషహ్ (ర) ఉల్లేఖన:-</u> ఒకరోజు ప్రవక్త (స) నా ఇంటికి విచ్చేసి మీదగ్గర (తినటానికి) ఏమైనా ఉందా? అని అడిగారు. ''లేదు'' అని నేను సమాధానం ఇచ్చాను అప్పుడు ప్రవక్త (స) ''అయితే మరి నేను ఉపవాసం ఉన్నట్లే'' అని అన్నారు. ఆతరువాత మరోసారి ప్రవక్త (స) మా ఇంటికి విచ్చేసారు. అప్పుడు నేను ప్రవక్తా! హల్వా కానుకగా వచ్చింది అని అన్నాను. దానికి ప్రవక్త (స) ''తీసుకురండి ఉదయం నుండి ఉపవాసంతో ఉన్నాను. ''అనిచెప్పి తృప్తిగా తిన్నారు. (ముస్లిమ్)



# సహ్రీ మరియు ఇఫ్తారీ
## (ఉపవాస విరమణ) నియమాలు

★ <u>సహ్రీ భుజించటంలో శుభం ఉంది, నిద్ర నుండి మేల్కొన్న తర్వాత తప్పకుండా సహ్రీ భుజించాలి:-</u>

عَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: "تَسَحَّرُوْا
فَإِنَّ فِي السُّحُوْرِ بَرَكَةً". متفق عليه

అనస్ (ర) ఉల్లేఖన:- ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. ''సహ్రీ భుజించండి, ఎందుకంటే, సహ్రీ భుజించటంలో శుభంఉంది. (ముత్తఫకున్ అలైహి)

★ <u>శుభప్రదమైన రమజాన్ నెలలో ఫజ్ర్ అజాన్ కంటే ముందు సహ్రీ కొరకు అజాన్ పలుకుట ప్రవక్త (స) సాంప్రదాయం :-</u>

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا أَنَّ بِلَالًا كَانَ يُؤَذِّنُ بِلَيْلٍ، فَقَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ
عَلَيْهِ وَسَلَّمَ: "كُلُوْا وَاشْرَبُوْا حَتّٰى يُؤَذِّنَ ابْنُ أُمِّ مَكْتُوْمٍ فَإِنَّهُ لَا يُؤَذِّنُ حَتّٰى يَطْلُعَ
الْفَجْرُ". متفق عليه

ఆయిషహ్ (ర) ఉల్లేఖన :- బిలాల్ (ర) రాత్రివేళ సహ్రీకి ముందు అజాన్ ఇచ్చేవారు. ప్రవక్త (స) ఇలా హితోపదేశం చేసారు. ''ఇబ్నె ఉమ్మెమ క్తూమ్ (ర) అజాన్ ఇచ్చేవరకు తినండి. త్రాగండి ఎందుకంటే ఇబ్నె ఉమ్మె మక్తూమ్ ఫజ్ర్ సమయం అవకముందు అజాన్ ఇచ్చేవారుకారు. (బుఖారీ, ముస్లిమ్)

★ <u>ఇఫ్తార్ (ఉపవాసవిరమణ)లో తొందరపడుట, సహ్రీ ఆలస్యంగా భుజించుట దైవప్రవక్తల సాంప్రదాయం:-</u>

عَنْ أَبِي الدَّرْدَاءِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ ثَلَاثٌ
مِنْ أَخْلَاقِ النُّبُوَّةِ تَعْجِيْلُ الْإِفْطَارِ وَتَاخِيْرُ السُّحُوْرِ وَوَضْعُ الْيَمِيْنِ عَلَى الشِّمَالِ
فِي الصَّلَاةِ. رواه الطبراني (صحيح)

<u>అబూదర్దా (ర) ఉల్లేఖన :-</u> ప్రవక్త (స) ఇలా ప్రవచించారు. ''మూడు విషయాలు దైవ ప్రవక్తల సద్గుణాలు. (1) ఉపవాసవిరమణా సమయాన్ని పాటించుట (2) సహ్రీ ఆలస్యంగా భుజించుట (3) నమాజులో కుడిచేతిని ఎడమ చేతిపై పెట్టి కట్టుకొనుట. (తబ్రానీ)

★ **సహ్‌రీ భుజిస్తూ ఉండగా అజాన్ అయితే వెంటనే తినటం ఆపివేయడానికి బదులు తొందరగా తినాలి:-**

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (إِذَا سَمِعَ أَحَدُكُمُ النِّدَاءَ وَالْإِنَاءُ عَلَى يَدِهِ فَلَا يَضَعْهُ حَتَّى يَقْضِيَ حَاجَتَهُ مِنْهُ)
رواه أبوداود (حسن)

**అబూహురైరహ్ (ర) ఉల్లేఖన :-** ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. ''మీలోని ఒకరి చేతిలో త్రాగేగిన్నె ఉండగా అజాన్ వింటే, వెంటనే ఆ గిన్నెను విడిచి పెట్టటానికి బదులు తన అవసరాన్ని పూర్తి చేసుకోవాలి. (అబూదావూద్)

★ **ఉపవాసవిరమణా సమయం సూర్యాస్తమయం:-**

عَنْ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: (إِذَا أَقْبَلَ اللَّيْلُ مِنْ هٰهُنَا وَأَدْبَرَ النَّهَارُ مِنْ هٰهُنَا وَغَرَبَتِ الشَّمْسُ فَقَدْ أَفْطَرَ الصَّائِمُ) متفق عليه

**ఉమర్ (ర) ఉల్లేఖన :-** ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. ''రాత్రి వచ్చి, పగలు పోయి అంటే సూర్యుడు అస్తమిస్తే, ఉపవాసకులు ఉపవాసాన్ని విరమించాలి.'' (బుఖారీ, ముస్లిమ్)

**వివరణ :-** సహ్‌రీ, ఇఫ్తార్‌లలో ఉన్న ప్రదేశాన్ని, సమయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి.

★ **ఖర్జూరంపండ్లతోగానీ, ఎండుఖర్జూరాలతోగానీ, త్రాగే నీటితోగాని ఉపవాసం విరమించటం ప్రవక్త (స) సాంప్రదాయం, ఉప్పుద్వారా ఉపవాస విరమణ ప్రవక్త (స) సాంప్రదాయం కాదు:-**

عَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ كَانَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يُفْطِرُ عَلَى رُطَبَاتٍ قَبْلَ أَنْ يُصَلِّيَ فَإِنْ لَمْ تَكُنْ رُطَبَاتٌ فَعَلَى تَمَرَاتٍ فَإِنْ لَمْ تَكُنْ حَسَا حَسَوَاتٍ مِنْ مَاءٍ. رواه أبوداود والترمذي (حسن)

అనస్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఖర్జూరపు పండ్లతో ఉపవాసవిరమణ చేసేవారు. అవి లేకపోతే ఎండుఖర్జూరాలతో ఉపవాసాన్ని విరమించే వారు, అవీ లేకపోతే మంచినీటితో ఉపవాసాన్ని విరమించేవారు. (అబూదావూద్, తిర్‌మిజి)

★ **ఉపవాసవిరమణాసమయంలో ఈ దుఆను పఠించటం మస్నూన్ అంటే ప్రవక్త (స) సాంప్రదాయం :-**



عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: كَانَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِذَا أَفْطَرَ قَالَ: (ذَهَبَ الظَّمَأُ وَابْتَلَّتِ الْعُرُوْقُ وَثَبَتَ الْأَجْرُ إِنْ شَاءَ اللهُ). رواه أبوداود (حسن)

**అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (ర) ఉల్లేఖన :-** ప్రవక్త (స) ఉపవాసం విరమించేటప్పుడు ఈ దుఆను పఠించేవారు. ''దాహం తీరింది. నరాలు చల్ల బడ్డాయి. ఇన్‌షాఅల్లాహ్ ప్రతిఫలం తప్పకుండా లభిస్తుంది.'' (అబూదావూద్)

★ **ఉపవాసకుల కొరకు ఉపవాస విరమణ (ఇఫ్తార్) చేయించే వానికి ఉపవాసకునికి సమానంగా ప్రతిఫలం లభిస్తుంది. :-**

عَنْ زَيْدِ بْنِ خَالِدِ الْجُهَنِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ مَنْ فَطَّرَ صَائِمًا كَانَ لَهُ مِثْلُ أَجْرِهِ غَيْرَ أَنَّهُ لَا يَنْقُصُ مِنْ أَجْرِ الصَّائِمِ شَيْئًا.
رواه الترمذي (صحيح)

జైద్ బిన్ ఖాలిద్ జుహ్‌నీ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ప్రవచించారు. ''ఎవరు ఉపవాసకునికి ఇఫ్తార్ చేయిస్తారో వారికి కూడా ఉపవాసకునితో సమానంగా పుణ్యం లభిస్తుంది. (తిర్‌మిజి)

★ **ఇఫ్తార్ చేయించే వారి కొరకు ఈవిధంగా దుఆ చేయాలి :-**

عَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِذَا أَفْطَرَ عِنْدَ قَوْمٍ قَالَ: أَفْطَرَ عِنْدَكُمُ الصَّائِمُوْنَ وَأَكَلَ طَعَامَكُمُ الْأَبْرَارُ وَتَنَزَّلَتْ عَلَيْكُمُ الْمَلَائِكَةُ. رواه أحمد (صحيح)

అనస్ (ర) ఉల్లేఖన :- ఒకసారి మహాప్రవక్త (స) ఒక జాతివారి ఇంట్లో ఉపవాసం విరమించారు. అప్పుడు ఇలా అన్నారు. ''ఉపవాసకులు మీవద్ద ఉపవాసం విరమించారు. మరియు సజ్జనులు మీ ఆహారాన్ని భుజించారు. మరియు దైవదూతలు మీపై అవతరించారు. (అహ్‌మద్)

## తరావీహ్ నమాజు సిద్ధాంతాలు

★ **తరావీహ్ నమాజు వెనుకటి చిన్న చిన్న పాపాలను ప్రక్షాళనచేస్తుంది :-**

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: مَنْ قَامَ رَمَضَانَ إِيْمَانًا وَاحْتِسَابًا غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ رواه البخاري

అబూహురైరహ్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ప్రవచించారు. ''విశ్వాసంతో, ప్రతిఫలాపేక్షతో నమాజులు ఆచరించిన వారి వెనుకటి పాపాలన్నీ క్షమించ బడతాయి. (బుఖారీ)

★ **రమజాన్ ప్రార్థనలను, తరావీహ్ నమాజులను ఇతర దినాల్లో తహజ్జుద్ లేదా రాత్రి ప్రార్థనలు అని అంటారు, ప్రవక్త (స) సాంప్రదాయం ప్రకారం తరావీహ్ నమాజు 8 రకాతులే. ప్రవక్త (స) సాంప్రదాయానికి విరుద్ధంగా అయితే ఎన్నయినా చదువుకోవచ్చు :-**

عَنْ أَبِيْ سَلَمَةَ بْنِ عَبْدِ الرَّحْمٰنِ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ سَأَلَ عَائِشَةَ؟ كَيْفَ كَانَتْ
صَلَاةُ رَسُوْلِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فِيْ رَمَضَانَ؟ فَقَالَتْ: مَاكَانَ يَزِيْدُ فِيْ
رَمَضَانَ وَلَا فِيْ غَيْرِهِ عَلَى إِحْدَى عَشْرَةَ رَكْعَةً يُصَلِّي أَرْبَعًا فَلَا تَسْأَلْ عَنْ حُسْنِهِنَّ
وَطُوْلِهِنَّ ثُمَّ يُصَلِّي أَرْبَعًا فَلَا تَسْأَلْ عَنْ حُسْنِهِنَّ وَطُوْلِهِنَّ ثُمَّ يُصَلِّي ثَلَاثًا متفق عليه

అబూ సల్మా బిన్ అబ్దుర్రహ్మాన్ (ర) ఆయిషహ్ (ర)ను ప్రవక్త (స) రమజాన్‌లోని రాత్రి నమాజులు ఎలా ఉండేవని ప్రశ్నించారు? దానికి ఆయిషహ్ (ర) ''ప్రవక్త (స) రమజాన్ రాత్రులలో (తరావీహ్) ఇతర దినాల్లో (తహజ్జుద్) 11 రకాతులకంటే ఎక్కువ చదివే వారు కారు. 4 రకాతులు చదివేవారు. అవి చాలా గొప్పగా ఉండేవి, ఆతరువాత మళ్ళీ 4 రకాతులు చదివేవారు అవి కూడా చాలా గొప్పగా ఉండేవి ఆతరువాత 3 రకాతులు విత్ర్ చదివేవారు. (బుఖారీ, ముస్లిమ్)

★ **తరావీహ్ నమాజు సమయం ఇషా తరువాత నుండి ఉషోదయానికి ముందు వరకు ఉంది, తరావీహ్ నమాజు రెండేసి రకాతులు చేయడమే ఉత్తమం, విత్ర్ ఒక రకాతు వేరుగా చదవడం కూడా ప్రవక్త (స) సాంప్రదాయమే:-**

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يُصَلِّيْ فِيْمَا
بَيْنَ أَنْ يَفْرُغَ مِنْ صَلَاةِ الْعِشَاءِ إِلَى الْفَجْرِ إِحْدَى عَشْرَةَ رَكْعَةً يُسَلِّمُ مِنْ كُلِّ
رَكْعَتَيْنِ وَيُوْتِرُ بِوَاحِدَةٍ متفق عليه

అయిషహ్(ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇషా నమాజుకు ఫజ్ర్ నమాజుకు మధ్య 11 రకాతులు నమాజుచేసే వారు. రెండేసిరకాతులు చేసేవారు చివరగా ఒకరకాతు చదివేవారు. (బుఖారీ, ముస్లిమ్)

★ **ఒక తషహ్హుద్, మరియు ఒక సలామ్‌తో 3 రకాతులు విత్ర్ చదవటం ప్రవక్త (స) సాంప్రదాయం (సున్నత్), మొదటిరకాతులో సూరహ్ ''ఆలా'', రెండవ**



**రకాతులో సూరహ్ ''కాఫిరూన్'' మరియు మూడవ రకాతులో సూరహ్ ఇఖ్‌లాస్ పఠించటం ప్రవక్త (స) సాంప్రదాయం. :-**

وَعَنْ أُبَيِّ بْنِ كَعْبٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ كَانَ يَقْرَأُ فِي
الْوِتْرِ بِسَبِّحِ اسْمَ رَبِّكَ الْأَعْلَى، وَفِي الرَّكْعَةِ الثَّانِيَةِ: قُلْ يَاأَيُّهَا الْكَافِرُوْنَ،
وَفِي الثَّالِثَةِ: قُلْ هُوَ اللهُ أَحَدٌ، وَلَا يُسَلِّمُ إِلَّا فِيْ آخِرِهِنَّ. رواه النسائي (صحيح)

ఉబయ్‌బిన్ కఅబ్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) విత్ర్ మూడు రకాతులలోని మొదటి రకాతులో సూరహ్ ఆలా, రెండవ దానిలో సూరహ్ కాఫిరూన్, మూడవ దానిలో సూరహ్ ఇఖ్‌లాస్‌ను పఠించేవారు, మరియు మూడవ (చివరి) రకాతు తరువాత సలామ్ పలికి ముగించేవారు. (నసాయి)

★ **మగ్‌రిబ్ నమాజులా రెండు తషహ్హుద్‌లు, ఒక సలామ్ ద్వారా మూడు రకాతులు విత్ర్ ఆచరించడం సరికాదు :-**

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: لَا تُوْتِرُوْا
بِثَلَاثٍ أَوْتِرُوْا بِخَمْسٍ أَوْ بِسَبْعٍ وَلَا تَشَبَّهُوْا بِصَلَاةِ الْمَغْرِبِ. رواه الدارقطني

అబూహురైరహ్ (ర) ఉల్లేఖన :- విత్ర్ మూడు రకాతులు, అయిదు లేదా ఏడు రకాతులు చదవండి. మగ్‌రిబ్ నమాజులా చదవకండి. (దారుఖుతునీ)

## ఉపవాసాలు వదిలే సందర్భాలు

★ **ప్రయాణ స్థితిలో ఉపవాసవ్రతం పాటించటం, పాటించకపోవటం రెండూ ధర్మసమ్మతమే:-**

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: إِنَّ حَمْزَةَ بْنَ عَمْرٍو الْأَسْلَمِيَّ رَضِيَ اللهُ عَنْهُ
قَالَ لِلنَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أَأَصُوْمُ فِي السَّفَرِ؟ وَكَانَ كَثِيْرَ الصِّيَامِ فَقَالَ:
(إِنْ شِئْتَ فَصُمْ وَإِنْ شِئْتَ فَأَفْطِرْ) متفق عليه

ఆయిషహ్ (ర) ఉల్లేఖన :- హమ్‌జ బిన్ అమ్ర్ అస్లమీ (ర) ప్రవక్త (స)ను ''ప్రయాణ స్థితిలో నేను ఉపవాసం ఉండవచ్చా? అని అడిగారు. ఎందుకంటే అతను తరచు ఉపవాసాలు పాటించేవారు. దానికి ప్రవక్త (స) ''నీవుకోరితే ఉండు,లేకపోతే ఉండకు. అని సమాధానం ఇచ్చారు. (బుఖారీ, ముస్లిమ్)

عَنْ أَبِيْ سَعِيْدٍ الْخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: غَزَوْنَا مَعَ رَسُوْلِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ لِسِتَّ عَشْرَةَ مَضَتْ مِنْ رَمَضَانَ فَمِنَّا مَنْ صَامَ وَمِنَّا مَنْ أَفْطَرَ فَلَمْ يَعِبِ الصَّائِمُ عَلَى الْمُفْطِرِ وَلَا الْمُفْطِرُ عَلَى الصَّائِمِ. رواه مسلم

అబూసయీద్ ఖుద్రీ (ర) ఉల్లేఖన :- 16వ ఉపవాసంనాడు మేము ప్రవక్త (స) వెంట జిహాద్ కొరకు బయలు దేరాము. మాలో కొందరు ఉపవాసం ఉన్నారు, మరి కొందరు ఉపవాసం లేరు. ఉన్నవారు లేని వారిని విమర్శించ లేదు. లేనివారు ఉన్నవారిని విమర్శించలేదు. (ముస్లిమ్)

★ <u>హైజ్ (బహిష్టు) నిఫాస్ (ప్రసవం తరువాతిదశ) లలో ఉన్న స్త్రీలు ఉపవాసములు ఉండరాదు. ఈ దశలు పూర్తయిన తరువాత వదలివేసిన ఉపవాసాలను రమజాన్ తరువాతి నెలలో పూర్తిచేసుకోవాలి, బిడ్డకు పాలుపట్టే స్త్రీ గర్భవతి ఉపవాసాలు వదలివేయవచ్చు. తరువాత వాటిని పూర్తి చేసుకోవాలి:-</u>

عَنْ أَبِيْ سَعِيْدٍ الْخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (أَلَيْسَ إِذَا حَاضَتْ لَمْ تُصَلِّ وَلَمْ تَصُمْ. فَذٰلِكَ مِنْ نُقْصَانِ دِيْنِهَا) رواه البخاري

అబూసయీద్ ఖుద్రీ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ప్రవచించారు.'' స్త్రీ బహిష్టుకాలంలో నమాజు చదవలేదు. రోజా ఉండలేదు. ఇదే అమె ధార్మిక లోపం. (బుఖారీ)

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ الْكَعْبِيِّ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: (إِنَّ اللهَ وَضَعَ عَنِ الْمُسَافِرِ الصَّوْمَ وَشَطْرَ الصَّلَاةِ وَعَنِ الْحُبْلَى وَالْمُرْضِعِ الصَّوْمَ) رواه احمد وابوداؤد والنسائي والترمذي وابن ماجه (حسن)

<u>అనస్ బిన్ మాలిక్ అల్ కఅబీ (ర) ఉల్లేఖన :-</u> ప్రవక్త (స) ఇలా ప్రవచించారు.'' అల్లాహ్ ప్రయాణీకునికి ఉపవాసాలు వాయిదా వేసే, నమాజు సగం చదివే అనుమతి ఇచ్చాడు. గర్భవతికి, పాలుపట్టే స్త్రీకి ఉపవాసాలు వాయిదా వేసే అనుమతి ఇచ్చాడు. (అహ్మద్, అబూదావూద్, నసాయి, ఇబ్నెమాజ తిర్మిజి)

## తప్పిపోయిన రోజాలను పూర్తి చేసుకునే సిద్ధాంతాలు

★ <u>తప్పి పోయిన ఉపవాసాలను రాబోయే రమజాన్‌కి ముందు ఎప్పుడైనా పూర్తి చేసుకోవచ్చు :-</u>



عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ يَكُوْنُ عَلَيَّ الصَّوْمُ مِنْ رَمَضَانَ فَمَا أَسْتَطِيْعُ أَنْ أَقْضِيَ إِلَّا فِيْ شَعْبَانَ. متفق عليه (صحيح)

ఆయిషహ్ (ర) ఇలా అంటున్నారు : నా రమజాన్ ఉపవాసాలు తప్పిపోయేవి. అయితే షాబాన్ కంటే ముందు వాటిని పూర్తి చేసుకునే అవకాశం నాకు లభించేది కాదు. (బుఖారీ, ముస్లిం)

★ <u>మరణించినవారి తప్పిపోయిన ఉపవాసాలు వారి వారసులు పూర్తిచేయాలి:-</u>

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (مَنْ مَاتَ وَعَلَيْهِ صِيَامٌ صَامَ عَنْهُ وَلِيُّهُ) متفق عليه

ఆయిషహ్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ప్రవచించారు : ''ఒకవ్యక్తి మరణించి ఉండి అతనిపై రమజాన్ ఉపవాసాలు మిగిలి ఉంటే, అతని వారసుడు వాటిని పూర్తిచేయాలి. (ముత్తఫకున్ అలైహి)

★ <u>అదనపు ఉపవాసాలను పూర్తి చేయడం తప్పనిసరి కాదు :-</u>

عَنْ أُمِّ هَانِئٍ قَالَتْ: لَمَّا كَانَ يَوْمُ الْفَتْحِ – فَتْحِ مَكَّةَ – جَاءَتْ فَاطِمَةُ فَجَلَسَتْ عَنْ يَسَارِ رَسُوْلِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ وَأُمُّ هَانِئٍ عَنْ يَمِيْنِهِ قَالَتْ: فَجَاءَتِ الْوَلِيْدَةُ بِإِنَاءٍ فِيْهِ شَرَابٌ فَنَاوَلَتْهُ فَشَرِبَ مِنْهُ ثُمَّ نَاوَلَهُ أُمَّ هَانِئٍ فَشَرِبَتْ مِنْهُ فَقَالَتْ: يَا رَسُوْلَ اللهِ! لَقَدْ أَفْطَرْتُ وَكُنْتُ صَائِمَةً، فَقَالَ لَهَا: (أَكُنْتِ تَقْضِيْنَ شَيْئًا؟ قَالَتْ: لَا، قَالَ: فَلَا يَضُرُّكِ إِنْ كَانَ تَطَوُّعًا) رواه ابوداؤد (صحيح)

<u>ఉమ్మెహానీ (ర) ఉల్లేఖన :-</u> మక్కా విజయం నాడు ఫాతిమ (ర) వచ్చి ప్రవక్త (స) ఎడమవైపున కూర్చున్నారు. నేను ప్రవక్త (స)కు కుడివైపున కూర్చున్నాను. ఇంతలో సేవకురాలు, ఒక గిన్నె తీసుకొని వచ్చింది. అందులో ఏదో త్రాగేపానీయం ఉంది. సేవకురాలు ఆ గిన్నెను ప్రవక్త (స)కు ఇచ్చింది ప్రవక్త (స) కొంతత్రాగారు. తరువాత ఆ గిన్నెను నాకిచ్చారు. నేను కూడా కొంతత్రాగి. ఇలా విన్నవించుకున్నాను ''ఈరోజు నేను ఉపవాసం ఉన్నాను. నేను ఉపవాసంవిరమించాను. అప్పడు ప్రవక్త (స) ''తప్పిపోయిన ఉపవాసాలు పాటించావా? ''అని అడిగారు. దానికి నేను ''లేదు'' అని సమాధానం ఇచ్చాను. అప్పుడు ప్రవక్త (స) అదనపు ఉపవాసం అయితే మరేం, పర్వాలేదు ''అని అన్నారు. (అబూదావూద్)

# ఉపవాస స్థితిలో చేయగలపనులు

★ **మరచి, పొరపాటువల్ల తిన్నా, త్రాగినా, ఉపవాసం భంగంకాదు :-**

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: (إِذَا نَسِيَ فَأَكَلَ وَشَرِبَ فَلْيُتِمَّ صَوْمَهُ فَإِنَّمَا أَطْعَمَهُ اللّٰهُ وَسَقَاهُ) رواه البخاري

**అబూహురైరహ్ (ర) ఉల్లేఖన :-** ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. ''ఎవరైనా మరచి, పొరపాటున తిన్నా, త్రాగినా తన ఉపవాసాన్ని పూర్తి చేసుకోవాలి.ఎందుకంటే అతనికి అల్లాహ్ తినిపించాడు, త్రాపించాడు. (బుఖారీ)

★ **మిశ్వాక్ చేయుటంవల్ల ఉపవాసం భంగం కాదు:-**

عَنْ عَامِرِ بْنِ رَبِيْعَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: رَأَيْتُ النَّبِيَّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ يَسْتَاكُ وَهُوَ صَائِمٌ مَالَا أُحْصِي أَوْ أَعُدُّ. رواه البخاري

**అమిర్ బిన్ రబీఅ (ర) ఉల్లేఖన :-** నేను ప్రవక్త (స)ను ఉపవాసస్థితిలో మిశ్వాక్ చేయటం ఎన్ని సార్లు చూసానంటే వాటిని లెక్క పెట్టలేను. (బుఖారీ)

★ **ఎండవేడికి ఉపవాసకులు తలపై నీళ్ళు వేసుకోవచ్చు. దానివల్ల ఉపవాసానికి ఎటువంటి భంగం కలుగదు :-**

عَنْ أَبِيْ بَكْرِ بْنِ عَبْدِ الرَّحْمٰنِ رَحِمَهُ اللّٰهُ عَنْ رَجُلٍ مِنْ أَصْحَابِ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: أَرَأَيْتُ النَّبِيَّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ بِالْعَرْجِ يَصُبُّ عَلَى رَأْسِهِ الْمَاءَ وَهُوَ صَائِمٌ مِنَ الْعَطَشِ أَوْ مِنَ الْحَرِّ. رواه ابوداود (صحيح)

**అబూబకర్ బిన్ అబ్దుర్రహ్మాన్ (ర) ఉల్లేఖన :-** ప్రవక్త (స) అనుచరుల్లో ఒకరు ''నేను ప్రవక్త (స) ను ఉపవాసస్థితిలో ఎండవేడికి, లేదా దాహంవల్ల తలపై నీళ్ళు వేసుకోవటం చూసాను. అని తెలిపారు. (అబూదావూద్)

★ **ఉపవాసస్థితిలో మూత్రద్వారంగుండా పలుచని ద్రవంవెలువడినా, స్ఖలనంవల్ల వీర్యం వెలువడినా ఉపవాసం భంగము కాదు :-**

قَالَ ابْنُ عَبَّاسٍ وَعِكْرِمَةُ رَضِيَ اللّٰهُ عَنْهُمْ: اَلصَّوْمُ مِمَّا دَخَلَ وَلَيْسَ مِمَّا خَرَجَ رواه البخاري

**అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (ర) మరియు ఇక్రమ (ర)ల ఉల్లేఖన :-** ఏదైనా వస్తువుశరీరంలో ప్రవేశించటం వల్ల ఉపవాసం భంగం అవుతుంది,శరీరం నుండి వెలువడితే కాదు. (బుఖారీ)



★ **తలకు నూనె రాసినా, తల దువ్వుకున్నా, కళ్ళకు సుర్మ పూసుకున్నా ఉపవాసంభంగం కాదు, వండిన కూర రుచిచూచినా, ఉమ్మి మ్రింగినా ఉపవాసం భంగం కాదు. ఈగ గొంతులోకి వెళ్ళినా, దాన్ని బయటకు తీసినా ఉపవాసం భంగంకాదు:-**

قَالَ ابْنُ مَسْعُوْدٍ رَضِيَ اللّٰهُ عَنْهُ: إِذَا كَانَ صَوْمُ أَحَدِكُمْ فَلْيُصْبِحْ دَهِيْنًا مُتَرَجِّلًا
قَالَ الْحَسَنُ: لَابَأْسَ بِالسَّعُوْطِ لِلصَّائِمِ اِنْ لَّمْ يَصِلْ إِلَى حَلْقِهِ وَيَكْتَحِلُ قَالَ ابْنُ عَبَّاسٍ رَضِيَ اللّٰهُ عَنْهُمَا: لَا بَأْسَ أَنْ يَتَطَعَّمَ الْقِدْرَ أَوِ الشَّيْءَ قَالَ عَطَاءٌ يَبْتَلِعُ رِيْقَهُ
قَالَ الْحَسَنُ: إِنْ دَخَلَ حَلْقَهُ الذُّبَابُ فَلَا شَيْءَ عَلَيْهِ

అబ్దుల్లాహ్ బిన్ మస్ ఊద్ (ర) ఇలా అన్నారు: ''మీరు ఉపవాసం ఉన్నప్పుడు తలకు నూనె రాసు కోవాలి. తలదువ్వు కోవాలి.'' హసన్ (ర) ఇలా అన్నారు: ''ఉపవాసస్థితిలో ఉన్నవ్యక్తి ముక్కులో మందు వేసుకోవచ్చు అయితే అది గొంతువరకు వెళ్ళకుండా జాగ్రత్తపడాలి. అంతే కాక సుర్మ (కాటుక) కూడా ఉపయోగించవచ్చు.

అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (ర) ఇలా అన్నారు.'' ఉపవాసస్థితిలో, వండిన కూర, ఇతర పదార్థాల రుచి చూడటంలో ఎలాంటి అభ్యంతరము లేదు. అతాఅ (ర) ఇలా అన్నారు.'' ఉపవాసకులు తమ ఉమ్మిని మ్రింగవచ్చు.'' హసన్ (ర) ఇలా అన్నారు.'' ఉపవాసకులు గొంతులో ఈగవెళిపోతే ఎలాంటి అభ్యంతరమూ లేదు. (బుఖారీ)

★ **అపరిశుద్ధస్థితి (జనాబత్)లో ఉన్నవ్యక్తి ఆలస్యంగా మేల్కొంటే సహ్రీ భుజించి స్నానం చేసుకోవాలి. అయితే సహ్రీ భుజించటానికి ముందు వుజూచేసుకోవాలి:-**

عَنْ أَبِيْ بَكْرِ بْنِ عَبْدِ الرَّحْمٰنِ رَحِمَهُ اللّٰهُ قَالَ: كُنْتُ أَنَا وَأَبِيْ فَذَهَبْتُ مَعَهُ حَتّٰى دَخَلْنَا عَلَى عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَتْ: أَشْهَدُ عَلَى رَسُوْلِ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ إِنْ كَانَ لَيُصْبِحُ جُنُبًا مِنْ جِمَاعٍ غَيْرِ احْتِلَامٍ ثُمَّ يَصُوْمُهُ ثُمَّ دَخَلْنَا عَلَى أُمِّ سَلَمَةَ فَقَالَتْ مِثْلَ ذٰلِكَ. رواه البخاري

**అబూబకర్ బిన్ అబ్దుర్రహ్మాన్ (ర) ఉల్లేఖన :-** ''నేనూ, మా తండ్రి గారు ఆయిషహ్ (ర) వద్దకు వచ్చాము. అప్పుడు ఆమె ఇలా అన్నారు.'' ప్రవక్త (స) స్ఖలనము వల్ల కాక, సంభోగము కారణంగానే అపరిశుద్ధ స్థితిలో మేల్కొనే వారు. స్నానం చేయకుండానే సహ్రీ భుజించే వారు. ''అని నేను సాక్ష్యం ఇస్తున్నాను.'' ఆతరువాత మేమిద్దరం ఉమ్మెసల్మ (ర) వద్దకు వచ్చాము. ఆమె కూడా ఇలాగే అన్నారు. (బుఖారీ)

★ **ఎండవేడివల్ల ఉపవాసకులు స్నానం చేయవచ్చు, నోట్లో నీళ్ళు తీసుకొని పుక్కిలించవచ్చు. :-**

عَنْ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: هَشَشْتُ فَقَبَّلْتُ وَأَنَا صَائِمٌ فَقُلْتُ: يَا رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ صَنَعْتُ الْيَوْمَ أَمْرًا عَظِيْمًا قَبَّلْتُ وَأَنَا صَائِمٌ. فَقَالَ: أَرَأَيْتَ لَوْ تَمَضْمَضْتَ مِنَ الْمَاءِ وَأَنْتَ صَائِمٌ. قُلْتُ: لَا بَأْسَ بِهِ، فَقَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فَمَهْ؟ رواه أحمد وأبوداود (صحيح)

<u>ఉమర్ (ర) ఉల్లేఖన :-</u> ఒకనాడు నేను ఉపవాసస్థితిలో నా భార్యను ముద్దు పెట్టుకున్నాను. ఆతరువాత ప్రవక్త (స) తో ఇలా విన్నవించుకున్నాను. ''ఈ వేళ నేను చాలా పెద్ద పొరపాటు చేసాను, ఉపవాసస్థితిలో భార్యను ముద్దుపెట్టుకున్నాను.'' అప్పుడు ప్రవక్త (స) ''ఒక వేళ నీవు ఉపవాసస్థితిలో నోట్లో నీళ్ళు తీసుకొని పుక్కిలిస్తే, అని అన్నారు. అప్పుడు నేను ''పుక్కిలించడంలో అభ్యంతరం ఏమిటి? ''అని అన్నాను దానికి ప్రవక్త (స)'' మరి ఎందులో అభ్యంతరం ఉంది'' అని సమాధానం ఇచ్చారు.

(అహ్మద్, అబూదావూద్)

## లైలతుల్ ఖద్ర్ (మహాశుభరాత్రి)

## ప్రత్యేకతలు, సమస్యలు

★ లైలతుల్ ఖద్ర్‌లో చేసే ప్రార్థన వెనుకటి పాపాలను చెరిపివేస్తుంది. :-

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: مَنْ قَامَ رَمَضَانَ إِيْمَانًا وَاحْتِسَابًا غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ. متفق عليه

అబూహురైరహ్ (ర) ఉల్లేఖన :- ఎవరు నమ్మకంతో శ్రద్ధా భక్తులతో ఖద్ర్ రాత్రులలో ప్రార్థన చేస్తారో, వారి వెనుకటి పాపాలు క్షమించబడతాయి.

(బుఖారీ, ముస్లిమ్)

★ <u>ఖద్ర్ రాత్రులను పొందని వారు దురదృష్టవంతులు. :-</u>

وَعَنْ أَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: دَخَلَ رَمَضَانُ فَقَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (إِنَّ هٰذَا الشَّهْرَ قَدْ حَضَرَكُمْ وَفِيْهِ لَيْلَةٌ خَيْرٌ مِنْ أَلْفِ شَهْرٍ مَنْ حُرِمَهَا فَقَدْ حُرِمَ الْخَيْرَ كُلَّهُ وَلَا يُحْرَمُ خَيْرَهَا إِلَّا كُلُّ مَحْرُوْمٍ) رواه ابن ماجه (حسن)

అనస్ బిన్ మాలిక్ (ర) ఉల్లేఖన :- రమజాన్ మొదలయిన సందర్భంగా ప్రవక్త (స) ఇలా హితబోధ చేసారు. ''మీవద్దకు వచ్చిన ఈ మాసంలో ఒక శుభరాత్రి ఉంది. ఇది వేయి నెలల కంటే గొప్పది. దీన్ని పొందనివాడు మంచికి దూరమయ్యాడు. దీన్ని కేవలం దురదృష్టవంతులే పొందలేరు.'' (ఇబ్నెమాజ)



★ <u>ఖద్ర్ రాత్రిని రమజాన్ చివరి దశలోని బేసి రాత్రులలో వెదకాలి. :-</u>

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (تَحَرَّوْا لَيْلَةَ الْقَدْرِ فِي الْوِتْرِ مِنَ الْعَشْرِ الْأَوَاخِرِ مِنْ رَمَضَانَ) رواه البخاري

<u>ఆయిషహ్ (ర) ఉల్లేఖన :-</u> ప్రవక్త (స) ఇలా హితబోధచేసారు 'రమజాన్ చివరి దశలోని బేసి రాత్రులలో ఖద్ర్ రాత్రిని వెదకండి.' (బుఖారీ)

<u>వివరణ :-</u> కొందరు ముస్లిములు అయిదు రాత్రులలో ఏ రాత్రిలోనైనా జాగరణ ప్రార్థనలు, నమాజులు చేస్తే సరిపోతుందని లైలతుల్ ఖద్ర్‌ని పొందగల మని భావిస్తారు. ఇదే నిజమయితే ప్రవక్త (స) నిర్ణయించి తెలియపరిచేవారు. కాని ప్రవక్త (స) కూ ఈవిషయం తెలియదు. అందువల్లే 5 బేసి రాత్రుల్లో లైలతుల్ ఖద్ర్‌ని వెదకండి అని ఆదేశించారు. 5 రాత్రులలో మెల్కొని ప్రార్థనలు సలిపిన వారికి లైలతుల్ ఖద్ర్ తప్పకుండా లభిస్తుంది. అల్లాహ్ మనందరికీ 5 రాత్రులు మేల్కొని ప్రార్థించే, నమాజులను ఆచరించే భాగ్యాన్ని ప్రసాదించుగాక. ఆమీన్.

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِذَا دَخَلَ الْعَشْرُ شَدَّ مِئْزَرَهُ وَأَحْيَى لَيْلَهُ وَأَيْقَظَ أَهْلَهُ. متفق عليه

<u>ఆయిషహ్ (ర) ఉల్లేఖన :-</u> రమజాన్ చివరి దశ ప్రారంభమవగానే ప్రవక్త (స) ప్రార్థనానిమిత్తం నడుం బిగిస్తారు. రాత్రులు మేల్కొనే ఉంటారు. ఇంకా తన భార్యాబిడ్డలనూ మేల్కొలుపుతారు. (బుఖారీ, ముస్లిమ్)

★ <u>పవిత్ర రమజాన్ మాసంలో ప్రవక్త (స) ఖుర్ఆన్ పఠనం, దానధర్మాలు చాలా అధికంగా చేసేవారు. :-</u>

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أَجْوَدَ النَّاسِ بِالْخَيْرِ وَكَانَ أَجْوَدَ مَا يَكُوْنُ فِيْ رَمَضَانَ حِيْنَ يَلْقَاهُ جِبْرِيْلُ وَكَانَ جِبْرِيْلُ عَلَيْهِ السَّلَامُ يَلْقَاهُ كُلَّ لَيْلَةٍ فِي رَمَضَانَ حَتَّى يَنْسَلِخَ يَعْرِضُ عَلَيْهِ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ الْقُرْآنَ، فَإِذَا لَقِيَهُ جِبْرِيْلُ عَلَيْهِ السَّلَامُ كَانَ أَجْوَدَ بِالْخَيْرِ مِنَ الرِّيْحِ الْمُرْسَلَةِ. متفق عليه

<u>అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (ర) ఉల్లేఖన :-</u> ''ప్రవక్త (స) ప్రజలకు మేలుచేకూర్చడంలో చురుకుగా పాల్గొనేవారు. ముఖ్యంగా రమజానులో జిబ్రయీల్ (అ) వచ్చి ప్రవక్త (స) తో కలిసిన తరువాత మరీ చురుగ్గా పాల్గొనేవారు. రమజానులో జిబ్రయీల్

(అ) ప్రతిరాత్రి ప్రవక్త (స)ను కలిసేవారు. ప్రవక్త (స) రమజాన్ ముగిసేవరకు అతనికి ఖుర్ఆన్ వినిపించేవారు. జిబ్రియీల్ ప్రవక్త (స)ను కలిసినప్పుడు ప్రవక్త (స) దాన ధర్మాలు తీవ్రగాలులకంటే తీవ్రంగా ఉండేవి. (బుఖారీ, ముస్లిం)

★ **ఖద్ర్ రాత్రులలో ఈదుఆను పఠించడం ప్రవక్త (స) సాంప్రదాయం:-**

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قُلْتُ يَارَسُوْلَ اللهِ أَرَأَيْتَ إِنْ عَلِمْتُ أَيُّ لَيْلَةٍ لَيْلَةُ الْقَدْرِ مَا أَقُوْلُ فِيْهَا؟ قَالَ: (قُوْلِيْ اللّٰهُمَّ إِنَّكَ عَفُوٌّ تُحِبُّ الْعَفْوَ فَاعْفُ عَنِّيْ)

رواه الترمذي (صحيح)

**అయిషహ్ (ర) ఉల్లేఖన :-** నేనిలా విన్నవించుకున్నాను ''ఓ అల్లాహ్ ప్రవక్తా! ఒక వేళ నేను లైలతుల్ ఖద్ర్ (మహాశుభరాత్రిని) పొందితే ఏ దుఆను పఠించాలి? ప్రవక్త (స) ఇలాసమాధానం ఇచ్చారు, ఇలా ప్రార్థించు ''ఓ అల్లాహ్ నీవు క్షమించేవాడవు, క్షమాపణ అంటే నీకు చాలా ఇష్టం, అందువల్ల మరి నన్ను క్షమించు. (తిర్మిజి)

## ఫిత్రా దాన ధర్మాలు

★ **ఫిత్రా దానధర్మాలు తప్పనిసరివిధి, ఉపవాసస్థితిలో దొర్లిన తప్పులనుండి తననుతాను పరిశుద్ధపరచటమే ఫిత్రాదానధర్మాల ముఖ్య ఉద్దేశ్యం, జకాత్ దానానికి హక్కు దారులే ఫిత్రాదానానికి కూడా హక్కు దారులు :-**

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: فَرَضَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ زَكَاةَ الْفِطْرِ طُهْرَةً لِلصَّائِمِ مِنَ اللَّغْوِ وَالرَّفَثِ وَطُعْمَةً لِلْمَسَاكِيْنِ فَمَنْ أَدَّاهَا قَبْلَ الصَّلاةِ فَهِيَ زَكَاةٌ مَقْبُوْلَةٌ، وَمَنْ أَدَّاهَا بَعْدَ الصَّلاةِ فَهِيَ صَدَقَةٌ مِنَ الصَّدَقَاتِ.

رواه احمد وابن ماجه (صحيح)

**ఇబ్నె అబ్బాస్ (ర) ఉల్లేఖన :-** ప్రవక్త (స) ఫిత్రా దాన ధర్మాల్ని ఉపవాసకులను వారి వల్ల దొర్లిన అసభ్యకరమైన, అశ్లీలమైన పొరపాట్ల నుండి పరిశుద్ధ పరచటానికి ఇంకా అభాగ్యుల ఆహార ఏర్పాట్ల కొరకు విధించటం జరిగింది. ఎవరు పండుగ నమాజుకు ముందు చెల్లిస్తే అతని దానం ఫిత్రా దానంగా స్వీకరించబడుతుంది. మరెవరు పండుగ నమాజు తర్వాత చెల్లిస్తే అతని ఫిత్రాదానం సాధారణ దానంగా స్వీకరించబడుతుంది. (అహ్మద్, ఇబ్నెమాజ)

★ **ఫిత్రాదానం ఒక సాఅకు సమానం. అంటే రెండున్నర కిలో గ్రాములు, లేదా పావు తక్కువ మూడు సేర్లు. ఫిత్రా దానం ప్రతిముస్లిం స్వతంత్రుడు,**



**బానిస, పురుషుడు, స్త్రీ, చిన్న, పెద్ద, ఉపవాసకులు, ఉపవాసం లేనివారు, ధనవంతులు, పేదవారు అందరిపై విధించ బడింది:-**

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: فَرَضَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ زَكَاةَ الْفِطْرِ مِنْ رَمَضَانَ صَاعًا مِنْ تَمْرٍ أَوْ صَاعًا مِنْ شَعِيْرٍ عَلَى الْعَبْدِ وَالْحُرِّ وَالذَّكَرِ وَالْأُنْثَى وَالصَّغِيْرِ وَالْكَبِيْرِ مِنَ الْمُسْلِمِيْنَ. متفق عليه

ఇబ్నె ఉమర్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఒకసాఅ ఖర్జూరాన్ని, లేదా ఆహార ధాన్యాల్ని ప్రతి బానిస, స్వతంత్రుడు స్త్రీ, పురుషుడు, చిన్న, పెద్ద, ప్రతిముస్లిం పై ఫిత్రాదానంగా నిర్ణయించారు. (బుఖారీ, ముస్లిమ్)

★ **ఫిత్రాదానం ఆహారదాన్యాల రూపంలో చెల్లించటం శ్రేష్ఠమైనది, గోధుమలు, బియ్యం, జొన్నలు, ఖర్జూరం, ద్రాక్ష లేదా పనీర్‌లలో ఏది వాడుకలో ఉంటే దాన్నే ఇవ్వాలి :-**

عَنْ أَبِيْ سَعِيْدٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كُنَّا نُخْرِجُ زَكَاةَ الْفِطْرِ صَاعًا مِنْ طَعَامٍ أَوْ صَاعًا مِنْ شَعِيْرٍ أَوْ صَاعًا مِنْ تَمْرٍ أَوْ صَاعًا مِنْ أَقِطٍ أَوْ صَاعًا مِنْ زَبِيْبٍ. متفق عليه

అబూసయీద్ (ర) ఉల్లేఖన :- మేము ఫిత్రాదానంగా ఒకసాఅ ఆహార ధాన్యాలను లేదా ఒకసాఅ ఖర్జూరం లేదా ఒకసాఅ జొన్నలు లేదా ద్రాక్షలేదా ఒకసాఅ పనీర్ చెల్లించే వాళ్ళం. (బుఖారీ, ముస్లిం)

## ఈద్ (పండుగ) నమాజుల సిద్ధాంతాలు.

★ **ఈదుల్ ఫిత్ర్ (పండుగ) నమాజుకు వెళ్ళే ముందు ఏదైనా తీపి వస్తువు తిని వెళ్ళటం ప్రవక్త (స) సాంప్రదాయం. :-**

وَعَنْ أَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ لَا يَغْدُوْ يَوْمَ الْفِطْرِ حَتَّى يَأْكُلَ تَمَرَاتٍ وَيَأْكُلُهُنَّ وِتْرًا. رواه البخاري

**అనస్ బిన్ మాలిక్ (ర) ఉల్లేఖన :-** ''ప్రవక్త (స) ఈదుల్ ఫిత్ర్ (పండుగ) నాడు ఖర్జూరం తినకుండా ఈద్‌గాహ్ (పండుగ నమాజు స్థలం) కు వెళ్ళేవారు కారు. ప్రవక్త (స) ఖర్జూరంపండ్లను బేసిసంఖ్యలో ఆరగించేవారు. (బుఖారీ)

★ **ఈద్ నమాజును పట్టణానికి వెలుపల విశాల మైదానంలో ఆచరించుట ప్రవక్త (స) సాంప్రదాయం, ఈద్ నమాజు కొరకు స్త్రీలు కూడా వెళ్ళాలి :-**

وَعَنْ أُمِّ عَطِيَّةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: أَمَرَنَا رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أَنْ
نُخْرِجَ الْحُيَّضَ يَوْمَ الْعِيدَيْنِ وَذَوَاتِ الْخُدُورِ فَيَشْهَدْنَ جَمَاعَةَ الْمُسْلِمِينَ
وَدَعْوَتَهُمْ وَتَعْتَزِلُ الْحُيَّضُ عَنْ مُصَلَّاهُنَّ ۔ متفق علیہ

<u>ఉమ్మె అతియ్య (ర) ఉల్లేఖన :-</u> పండుగదినములలో నమాజ్ స్థలానికి రుతుస్రావస్థితిలో ఉన్నవారిని, లేని వారి నీ స్త్రీలందరినీ తీసుకు రమ్మని ప్రవక్త (స) మమ్మల్ని ఆదేశించారు. వారు ముస్లిములతో పాటు నమాజులో పాల్గొంటారు. అయితే రుతుస్రావంలో ఉన్న స్త్రీలు మాత్రం నమాజు చదవరాదు. (బుఖారీ, ముస్లిమ్)

★ <u>ఈద్ నమాజులలో 12 తక్ బీర్‌లు పలుకుట ప్రవక్త (స) సాంప్రదాయం మొదటి రకాత్‌లో సూరెఫాతిహా పఠనానికి ముందు 7 తక్ బీర్లు, రెండవ రకాత్‌లో సూరె ఫాతిహా పఠించటానికి ముందు 5 తక్‌బీర్లు పలకాలి.</u>

عَنْ نَافِعٍ مَوْلَى عَبْدِ اللهِ بْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّهُ قَالَ: شَهِدْتُ الْأَضْحَى
وَالْفِطْرَ مَعَ أَبِي هُرَيْرَةَ فَكَبَّرَ فِي الرَّكْعَةِ الْأُولَى سَبْعَ تَكْبِيرَاتٍ قَبْلَ الْقِرَاءَةِ
وَفِي الْآخِرَةِ خَمْسَ تَكْبِيرَاتٍ قَبْلَ الْقِرَاءَةِ ۔ رواہ مالک

<u>అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ విడుదల చేసిన నాఫె (ర) ఉల్లేఖన :-</u> ''నేను అబూ హురైరహ్ (ర) వెంట ఈదుల్ ఫిత్ర్, ఈదుల్ అజ్హా, రెండు నమాజులలోనూ పాల్గొన్నాను. అబూహురైరహ్ (ర) మొదటి రకాత్‌లో పఠనానికి ముందు 7 తక్ బీర్లు, రెండవరకాత్‌లో పఠనానికి ముందు 5 తక్ బీర్లు పలికారు. (మాలిక్)

## <u>పండుగల తక్బీర్లు</u>

اَللهُ اَكْبَرُ اَللهُ اَكْبَرُ لَا اِلٰهَ

అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, లా ఇలాహ

అల్లాహ్ అందరికన్నా గొప్పవాడు, అల్లాహ్ అందరికన్నా గొప్పవాడు, అల్లాహ్ తప్ప

اِلَّا اللهُ وَاللهُ اَكْبَرُ اَللهُ اَكْبَرُ

ఇల్లల్లాహు వల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్

ఆరాధ్యుడు ఎవరూ లేరు. అల్లాహ్ అందరికన్నా గొప్పవాడు. అల్లాహ్ అందరికన్నా గొప్పవాడు.

وَلِلّٰهِ الْحَمْدُ

వలిల్లాహిల్ హమ్ద్

స్తోత్రాలన్నీ అల్లాహ్ కొరకే (అర్వాఅలీఫుర్రైట్)

ఈద్గాహ్ కు వెళ్ళునప్పుడు మరియు ఈద్గాహ్ నుండి తాను వస్తున్నప్పుడు బిగ్గరగా తక్బీర్ చదువుతూ వుండాలి.

(బక్రీద్ పండుగకు ఒకరోజు ముందు అంటే జిల్ హజ్ 9వ తేది ఫజర్ నుండి, జిల్‌హజ్జ 13వ తేది అసర్ తర్వాత వరకు ప్రతి ఫర్జ్ నమాజ్ తర్వాత ఒంటరిగా అయినా సామూహికంగా అయినా నోటి ఒకసారి తక్బీర్ చదవాలి. ఈ దినాలను అయ్యామె తష్రీఖ్ అంటారు).



## <u>ఉపవాసకులు చేయకూడని పనులు</u>

1. ఉపవాసస్థితిలో పరోక్షనింద, అసత్యంపలుకుట, దుర్భాషలాడుట, తగాదాలు, కలహాలు, చాడీలు మొదలైన వాటికి దూరంగా ఉండాలి. (బుఖారీ),

2. ఉపవాసస్థితిలో అసభ్యకరంగా ప్రవర్తించటం, అశ్లీల విషయాలు చర్చించటం మొదలయినవి చేయరాదు. (ఇబ్నెఖుజైమ),

3. తనపై అదుపులేని వ్యక్తి ఉపవాసస్థితిలో తన భార్యను ముద్దుపెట్టుకోవటంగానీ, కౌగలించుకోవటంగానీ చేయరాదు. (బుఖారీ)

4. ఉపవాస స్థితిలో చెడులకు దూరంగా ఉండాలి.ఎందుకంటే తన జీవితాన్ని పరిశుద్ధం, పవిత్రం చేయటమే ఉపవాస లక్ష్యం.

5. ఉపవాస స్థితిలో పుక్కిలించినపుడు, ముక్కు శుభ్రం చేసినపుడు నీరు గొంతువరకు వెళ్ళకుండా చూడాలి (అబూదావూద్, తిర్‌మిజి),

6. ఉపవాసంవల్ల కలిగే ఇబ్బందుల్ని సంతోషంగా భరించాలి. ఉపవాస తీవ్రతను, బలహీనతను ఇతరులతో చెప్పుకుంటూ ఉపవాసాన్ని అవమానపరచరాదు.

7. ఉపవాస స్థితిలో సిగ్గుమాలిన పనులు చేయరాదు, అల్లర్లు, గందరగోళాలు సృష్టించరాదు. తిట్లకు దిగరాదు. (బుఖారీ)

## <u>ఉపవాసాన్ని భంగం చేసే విషయాలు</u>

1. ఉపవాస స్థితిలో సంభోగించటంవల్ల ఉపవాసం భంగమవుతుంది. దీనికిపరిహారమూ, పూర్తి చేసుకోవటమూ రెండూ ఉన్నాయి. (బుఖారీ, ముస్లిం)

2. దీనికి పరిహారం ఒక బానిసకు స్వాతంత్రం ఇవ్వాలి. లేదా రెండు నెలలు నిరంతరంగా ఉపవాసాలు ఉండాలి. లేదా 60 మంది పేదలకు అన్నం పెట్టాలి. (బుఖారీ, ముస్లిం)

3. కోరివాంతు చేసుకుంటే ఉపవాసం భంగమవుతుంది. దాన్ని పూర్తి చేసుకోవాలి. (అబూదావూద్, ఇబ్నెమాజ)

4. వాంతు దానంతట అదే వస్తే ఉపవాసం భంగం కాదు. (అబూదావూద్, ఇబ్నెమాజ)

5. రుతుస్రావం, ప్రసవంతరువాతిదశ ప్రారంభం అయితే ఉపవాసం భంగమవుతుంది ఉపవాసాల్ని పూర్తి చేసుకోవాలి నమాజులను పూర్తి చేయనక్కరలేదు. (బుఖారీ)

## ఉపవాసం పాటించకూడని దినములు

1. ఈదుల్ ఫిత్ర్ మరియు ఈదుల్ అజ్‌హా దినాలలో ఉపవాసాలు నిషేధించబడ్డాయి. (బుఖారీ)
2. ప్రత్యేకంగా శుక్రవారం నాడు ఉపవాసం పాటించడం నిషిద్ధం. (ముస్లిం)
3. రమజాన్‌కు స్వాగతంగా ఉపవాసాలు పాటించడం నిషిద్ధం. (ముస్లిం)
4. ఇతర దినాల్లో క్రమంగా ఉపవాసాలు పాటించటం నిషిద్ధం. (బుఖారీ, ముస్లిం)
5. హాజీ అరఫాత్‌లో 9 జిల్ హిజ్జహ్ (అరఫనాడు) ఉపవాసం పాటించటం నిషిద్ధం, (బుఖారీ, ముస్లిం)
6. షాబాన్ సగంనెల గడచిపోయిన తరువాత ఉపవాసాలు పాటించటం నిషిద్ధం. (తిర్‌మిజి)
7. స్త్రీ తన భర్త అనుమతి లేకుండా ఉపవాసం పాటించటం నిషిద్ధం. (బుఖారీ)
8. ప్రత్యేకంగా శనివారంనాడు ఉపవాసం పాటించటం నిషిద్ధం. (ఇబ్నుఖుజైమ)

## అదనపు ఉపవాసాలు

1. అదనపు ఉపవాసాలు (నఫీల్) నరకవిముక్తికి దోహదపడతాయి. (బుఖారీ, ముస్లిం)
2. ప్రతి సంవత్సరం షవ్వాల్‌లో 6 ఉపవాసాలు పాటిస్తే జీవితమంతా ఉపవాసం ఉన్నట్లే. (ముస్లిం, అబూదావూద్, నసాయి, తిర్‌మిజి)
3. ప్రతినెల వెన్నెల రాత్రులు అంటే 13,14,15 తేదీలు ఉపవాసం పాటిస్తే జీవితమంతా ఉపవాసం ఉన్నట్లే. (ముస్లిం)
4. ప్రయాణంలో అదనపు ఉపవాసం ఉండవచ్చు. (నసాయి)
5. ప్రవక్త (స) సోమవారం, గురువారం దినాల్లో ఉపవాసం పాటించటం అంటే ఎంతో ఇష్టపడేవారు. (తిర్‌మిజి)
6. ప్రవక్త (స) ఇతర నెలలకంటే షాబాన్‌లో అధికంగా ఉపవాసాలు పాటించేవారు (బుఖారీ, ముస్లిం)
7. అదనపు ఉపవాసాలు రోజా విడిరోజు పాటించడం చాలామంచిది. (బుఖారీ, ముస్లిం)

★★★★★